# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 7 ❖ May 2022



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

**_Chowdary 'Charlie' Yalamanchili, President_**

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**

**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**

**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-29 Issue-7**
**May 2022**

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: చంద్ర




దివ్యాంగులకు స్కూటర్ల వితరణ 14



Examination Writing Pads etc. to 10th students 16



పండుగలా తానా కవితాలహిరి సభలు 20



TANA Bay Area Sushumna Kriya Yoga 36



TANA Easter Egg Hunt Grand Success 26



TANA Cricket Championship 2022 28


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
నిరుపేద యువకునికి తానా, సామినేని సహాయం ... 18
Sponsor for Cricket ... 34
TANA AG FinTax Cricket Cup-2022 ... 35

వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
సితార-3 ... 38
కథ - నాగరికత
- భగవంతం ... 46
కవిత - ఈ రాత్రి
- నిషిగంధ ... 54
నివాళి - నటుడు, నిర్మాత, దర్శకుడు బాలయ్య
- ఎమ్బీయస్ ప్రసాద్ ... 55
బాలీవుడ్ కబ్జా
- శ్రీ అట్లూరి & జలపతి ... 58





# సంపాదకీయం

తానా సభ్యులకీ, పాఠకులకీ, అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు!

మాతృదేవోభవ - అన్న నానుడితోనే మొదలవుతుంది మన సంస్కృతి.

ఏ చరిత్ర పరికించి చూసినా యుద్ధాలే ప్రధాన అంశం.

ఒక రామాయణమూ, ఒక భారతమూ ఇవన్నీ యుద్ధం చుట్టూనే తిరుగుతాయి.

ఇది అత్యవసరమూ, న్యాయమూ అని ఎంత సమర్థించుకున్నా, యుద్ధమనేది ఎప్పటికీ నేరమే! అంటాడు హెమ్మింగ్‌వే ఒక కథలో.

మూణ్ణెల్ల క్రితం మొదలైన రష్యా యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో ఎవరూ చెప్పలేని దయనీయమైన దుస్థితి. రోజూ వచ్చే యుద్ధ వార్తలకి ప్రజలు అలవాటు పడిపోయారా? అని బాధ కలుగుతోంది.

కోవిడ్ బారి నుండి బయటపడి ఇప్పుడిప్పుడే ప్రపంచం గాడిలోకి వస్తోందనుకుంటూంటే ఈ యుద్ధం ప్రపంచాన్ని షాక్‌కి గురిచేసింది.

ఈ యుద్ధం ఏ విపత్కర పరిస్థితులకి దారితీస్తుందో చెప్పలేం కానీ, ఆపవలసిన తరుణం మాత్రం ఆసన్నమయ్యింది.

సాంకేతికపరంగా ఎంతో ప్రగతి సాధించిన మనిషి ఈ యుద్ధాల లౌల్యంలో చిక్కుకోవడం దౌర్భాగ్యం.

మహాత్మాగాంధీ లాంటి మనిషి మరలా పుట్టాల్సిన అవసరం ఎంతైనా వుందనిపిస్తోంది.

ప్రపంచానికి శాంతి అవసరం! అత్యవసరం కూడా.

ఎప్పటిలాగే ఈ సంచికలో సినిమా వ్యాసాలూ, కథా, కవితలూ పాఠకుల్ని అలరిస్తాయని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం





**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యవర్గానికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు!

ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' తెలుగు భాషా సాహిత్యం, భాషా పరివ్యాప్తికై చేస్తున్న కృషి అందరికీ విదితమే. ప్రవాస దేశాల్లో నివసిస్తున్న పిల్లలు, యువకులు తెలుగు చదవటం, రాయటం ఒక ఆటలాగ తేలికగా నేర్చుకోవాలనీ, అలాగే తెలుగుభాషపై మక్కువ, పటిష్టత, అభిరుచి పెంచడం కోసం 'తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ' ఆధ్వర్యంలో 'తెలుగు తేజం-భాషాపటిమ పోటీలు' నిర్వహిస్తున్నాము. ఈ పోటీకి విశేష స్పందన వచ్చింది.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వహణలో ప్రతిష్టాత్మకంగా జరిగిన 'తానా కవితాలహరి' సభ మూడురోజుల పాటు ఒక పండుగలా, అద్భుతంగా సాగింది. అశేష విశేషాలతో నేత్రపర్వంగా కనులవిందుగా కొనసాగిన ఈ సాహిత్యవేడుక తెలుగు కవులలో కదలిక తీసుకొచ్చిందని కవులందరూ ముక్తకంఠంతో అభినందించారు.

ఈ కవితాలహరి కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్, శృంగవరపు నిరంజన్, నేనూ పాల్గొన్నాము. ముగ్గురు తానా అధ్యక్షులు ఈ సాహిత్యవేదిక మీద ప్రసంగించడం ఒక విశేషమైన సందర్భం.

# President's Message

మాతృదినోత్సవ పండగ సందర్భంగా షార్లెట్ తానా విభాగంవారు 'అమ్మకు నీరాజనం' అని ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అలాగే తానా ఆధ్వర్యంలో అమెరికాలోని వివిధ నగరాల్లో మాతృదినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.

ఇవి కాకుండా **Grace Foundation** వారితో కలిసి తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్నెల్, నిజామాబాద్‌లో కేన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్వహించగా, దాదాపు 200మంది పైగా పాల్గొని, కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకొన్నారు.

అలాగే ఆసియాఖండ వాసులకి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువన్నది వైద్య పరిశోధనల సారాంశం. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో **Heart Disease in South Asians** అనే అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించాము. కాలిఫోర్నియా, ఫ్రీమాంట్‌లో జరిగిన 'సుషుమ్న క్రియ యోగా' శిబిరానికి కూడా విశేష స్పందన వచ్చింది.

తానా ఫౌండేషన్ ద్వారా ముగ్గురు దివ్యాంగులకు 3 లక్షల విలువైన మూడు చక్రాల యాక్టీవా 125సీసీ వాహనాల వితరణ ఖమ్మంలో నిర్వహించాము.

ఇవి కాకుండా, వాలీబాల్ టోర్నమెంట్లూ, క్రికెట్ లీగ్‌లూ వివిధ నగరాలలో నిర్వహించాము.

తానా సంస్థ క్రితం నెల ఏప్రిల్‌లో జరిపిన అన్ని కార్యక్రమాల గురించీ వివరంగా ఈ సంచికలో ప్రచురించాము.

మరోసారి అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*


**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*


**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:__________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: __________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TELEHEALTH PLATFORM
BY BOARD CERTIFIED EXPERT DOCTORS
CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD
EVERY SUNDAY
9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST
Services Available:
• Family Medicine
• Internal Medicine
• Cardiology
• Orthopedics
• Pediatrics
• Psychologist
• Critical Care / Neurocritical Care / Sleep Medicine
Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.
Registration Link:
www.eglobaldoctors.com
eGlobalDoctors
Care for better life
ANJAIAH CHOWDARY LAVU, President
RAJA KASUKARTHI
Community Services Coordinator
BHARATH MADDINENI
Joint Treasurer
HITESH VADLAMUDI
International Coordinator
VENKAT MEESALA
SouthEast Regional Coordinator
SASHIDHAR JASTY
TANA Cares Chair
NAGESH DODDAKA
Visitor Insurance & Medical Services Chair

## తానా ఆదరణ

# దివ్యాంగులకు స్కూటర్ల వితరణ

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫౌండేషన్ ద్వారా ముగ్గురు దివ్యాంగులకు 3 లక్షల విలువైన మూడు చక్రాల అక్టీవా 125సీసీ వాహనాలను సామినేని నాగేశ్వరరావు అందజేసారు. అమెరికాలో ఉంటున్న స్టేజి పినపాక వాసి రాజశేఖర్ రెడ్డి ఖమ్మంలో పీజీ చదువుతూ బస్సుల్లో వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి నివాసి సుధాకర్, ఖమ్మంలో ఉంటున్న సంపూర్ణ ఖమ్మం నివాసి. డిప్యూటీ DM&HO సీతారాంగారి ద్వారా, తానా ట్రస్టీ సామినేని రవిగారిని అంతర్జాల వేదికగా సహాయం కొరకు అభ్యర్ధన చేశారు. పిట్స్‌బర్గ్‌కి చెందిన శ్రీ అట్లూరి, ఫిలడెల్ఫియాకి చెందిన రవి పొట్లూరి ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసారు.

తానా సభ్యుల, దాతలు సహకారంతో ఖమ్మంలో మంజీర అపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్కూటర్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సామినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కుమారుడు తానా ట్రస్టీగా ఉన్నందున అవసరమైన వారికి తమ సామినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


పసుమర్తి రంగారావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో అడగగానే స్పందించిన తానా ఫౌండేషన్ వారికి, సామినేని ఫౌండేషన్ మరియు ముఖ్యంగా









దాతలకు (రాజేష్ అట్లూరి, సాంబ అరిపాక, మహేష్ గుడిమళ్ల, ప్రకాష్ భోగుల, మౌని చౌదరి, విక్రమ్ ప్రభల, శివ చావా, రేవంత్ తుమ్మల, శ్రీని లావు, రామ్‌చౌదరి ఉప్పుటూరి, శశాంక్ యార్లగడ్డ, సుధీర్ కొప్పురం, సుధాకర్ గణపతి, నయీమ్ కొడాలి, షఫీ మొహమూద్, కిషోర్ కొడాలి, విశ్వ తమటం), తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరిలావు, ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, తానా ట్రస్టీ, తానా ఆదరణ ప్రాజెక్ట్ కోర్డినేటర్ రవి సామినేనిలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, అచ్యుతరావు, వాసిరెడ్డి అర్జున రావు, శేషగిరిరావు పాల్గొన్నారు.



# Examination Writing Pads, Geometry Boxes, and Pens for 10th Grade Students

As part of the TANA Foundation Cheyutha program, we distributed Examination hardboard writing Pads, Geometry Boxes, and Pens to 135 students in Veeravalli, Krishna Dt ZP High School. At the event the village community leaders, school teachers praised the services from TANA. All the 10th Grade students who got these were very happy to receive these supplies just before their exams.

TANA Community Services Coordinator Raja Kasukurthi sponsored these supplies for the students. Thank You President Anjaiah Chowdary Lavu garu, Foundation Chairman Venkata Ramana Yarlagadda garu and Foundation Secretary and Cheyutha Program Coordinator Sasikanth Vallepalli garu for their continued support to help the community.








HM & OFFICE ROOM
SUPRIYA
1 X 12


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America



# నిరుపేద యువకునికి తానా, సామినేని ఫౌండేషన్ ఆదరణ

ఖమ్మం రాపర్తి నగర్ ప్రాంతానికి చెందిన పాపినేని సుధీర్‌కుమార్ అనే నిరుపేద కుటుంబానికి తానా రూ. 2,70,000 విలువైన బజాజ్ ఆటోను అందించి చేయూతను అందించింది. ఈ ఆటోను ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్ లబ్ధిదారునికి అందించారు. దాతలు నమ్మకంతో అందించిన సాయాన్ని కుటుంబపోషణకు, పిల్లల చదువుకు ఉపయోగించాలని, సాయాన్ని అందించిన తానా బృందాన్ని ఆయన అభినందించారు. చింతకాని మండలం నాగులవంచకు చెందిన పాపినేని సుధీర్ డిగ్రీ చదివి ఉపాది కొరకు ఖమ్మం చేరుకున్నాడు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో యాక్సిడెంట్‌కు గురై బరువులు ఎత్తటమే కాదు ఎక్కువసేపు నిలబడలేని స్థితికి చేరుకున్నాడు. డ్రైవింగ్ తెలిసినా పనులు దొరక్క చివరకు సామినేని నాగేశ్వరరావుగారి ద్వారా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) వారిని అభ్యర్థించాడు.



ఈ క్రమంలో రవి సామినేనిగారి సహాయాన్ని కోరగానే, తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సంయుక్తంగా రెండున్నర లక్షలతో ఒక బజాజ్ ఆటో కొని అంద జేయడం జరిగింది.

సామినేని నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జునరావు, పారుపల్లి రామలింగేశ్వరరావు, విజయ, సుధాకర్, విజయ్‌కుమార్ పాటిబండ్ల పాల్గొన్నారు.





FIA HOME FOODS™®

we love food



# Happy Mother's
## - DAY -

*The best compliment FIA recieves from everyone is that, our food reminds them of their child hood taste buds and Mom's kitchen and her cooking. We feel so proud and we wish all such lovely mom's who shared their recipes through generations and to the Mom's at FIA Howm Foods who make the same, with passion and love towards food*

**WWW. FIAHOMEFOODS.COM**

# పండుగలా జరిగిన ‘తానా కవితాలహరి సభలు’

## తెలుగు కవులలో కదలిక తీసుకు వచ్చిన మూడు రోజుల సాహిత్య వేడుకలు...!

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహణలో ప్రతిష్టాత్మకంగా జరిగిన ‘తానా కవితాలహరి’ అద్భుతః అనిపించింది. అశేష విశేషాలతో నేత్రపర్వంగా కనులవిందుగా కొనసాగింది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా పతాకాన్ని అత్యున్నత శిఖరాన్ని నిలిపింది.

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఏప్రిల్ 22 వ తారీకు తేదీ నుండి ఏప్రిల్ 24 వరకు వరుసగా మూడు రోజులు పండగ, పండగ సందడి అనిపించింది.


ఈ సారస్వత ఉత్సవాల ముగింపు రోజున తానా ప్రస్తుత అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, పూర్వ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, తానా తదుపరి అధ్యక్షులు శృంగవరపు నిరంజన్- ముగ్గురు తానా అధ్యక్షులు ఈ సాహిత్యవేదిక మీద పాల్గొని ప్రసంగించడం చారిత్రాత్మక ఘట్టం.

ఇది ఒక అద్భుత సంఘటన.

తానా ప్రధాన కార్యదర్శి వేమూరి సతీష్ ప్రసంగించారు. సాహిత్యవేదిక అంతర్జాతీయ సమన్వయకర్త శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు.

వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ పరోక్ష నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కవి సమ్మేళనంలో దేశవిదేశాల నుండి 75 మందిని ఎంపికచేశారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర



ప్రదేశ్, తెలంగాణాతోపాటు వివిధ ప్రాంతాలవారిని ఆహ్వానించామని నిర్వాహకులు ప్రకటించారు.

కవితారచన ప్రక్రియ సమాజహితమే అభిమతంగా, సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగాలని, వర్ధిల్లాలి అని తానా అధ్యక్షులు శ్రీ అంజయ్య చౌదరి ఆకాంక్షించారు.

సాంస్కృతిక వారసత్వం కాపాడటం, జాతిని జాగృతం చేయడంలో సాహితీవేత్తల పాత్ర ఎంతో ఉంటుందన్నారు తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ.

తానా తదుపరి అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వం అన్ని రచనల్లోనూ ప్రతిఫలించాలి, గతాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్తును సూచిస్తూ కవులు తమ రచనలు చేయాలని సలహా ఇచ్చారు.

సాహిత్యవేదిక కార్యక్రమాలు ఇకముందు పరంపరంగా దిగ్విజయంగా జరిగేలా మార్గదర్శకత్వం వహించాలని, తానా సాహిత్యవేదిక కొనసాగిస్తారా అంటూ అడిగిన ప్రశ్నకు వెంటనే స్పందించిన నిరంజన్ శృంగవరపు సంపూర్ణమైన మద్దతు ఉంటుందని, తానా ప్రపంచ సాహిత్యవేదిక కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు.

తెలుగు వికాసం కోసం మనస్ఫూర్తిగా కృషి చేస్తామని, తెలుగు భాషా సంస్కృతి సాంప్రదాయాల





విస్తరణకు ఎక్కడ ఎవరు ముందుకొచ్చినా సహకరిస్తామని వేమూరి సతీష్ తానా తరపున తెలియజేశారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐ.ఏ.ఎస్. అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.

మూడోరోజు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మండపాటి శేషగిరిరావు ఉపన్యసించారు. వారు ఆయా రంగాల్లోని చేస్తున్న సేవా కార్యక్రమాలను విశదీకరించారు. గ్రంథాలయ సంస్థ రచయితలకు ఎలా ఉపయోగపడగలదో వివరించారు.

విశిష్ట అతిథిగా సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ అధికారి డాక్టర్ సుహాసిని, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తి మండ ప్రతాప్, అమెరికా వైద్యులు సి. మహేష్‌కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు.

ముచ్చటగా మూడోరోజున ముగింపు సభలో కలిపే రాజ్‌కుమార్, కొండ మోహన్, రామ రత్నమాల, డాక్టర్ ఎం.ఎన్. బృంద, డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి, నామాని సుజనాదేవి, నారాయణ డి.వి.వి.ఎస్., వి.పద్మావతి, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, మంజీతరాణి,




దరిపల్లి స్వరూప, రవీంద్ర నుటెంకి, ఐ, సత్యపూర్ణిమ, ఇంజపురి వసంత, జె.వి. చేవూరి, మాడ్గుల ఆది నారాయణశాస్త్రి, కంచం విజయకుమారి, బి.వి.రాణి ఎస్.వి. రమేష్‌కుమార్, జ్యోతి ముప్పాల, పంద్రంగి శారద, శశి బాల- ఇలా ఎందరెందరో కవితాలహరి ఒకటి, రెండు, మూడు రోజులు రచనా నిపుణతలు ఎగసెగసి ప్రపంచ సాహిత్యవేదిక ఎంతగానో అలరించాయి.

*

కవనభేరికి తొలిరోజు సభాధ్యక్షులు తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్.

విశ్వవ్యాప్తంగా 75 మందికి మించి కల, గళాలను జోడిస్తున్న ఈ మూడురోజుల మహోత్సవాల శుభారంభ ప్రక్రియ ఆసాంతమూ ఎంతో చైతన్య భరితం.

మొదటిరోజున ముఖ్యఅతిథి హైదరాబాద్ సన్ షైన్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి. వైద్య ప్రముఖులైన ఆయన ప్రసంగంలోని ప్రతి వాక్యం సారస్వత అనురక్తిని చాటిచెప్పింది.

భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, ఇంకా మరెన్నింటినో రంగరించి కమనీయ, రమణీయ సందేశం అందించారు. భావాలు-అనుభవాలను రస రమ్యంగా మిళితం చేసిన ఆ వాగ్దాటి ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తన వినమ్రతకు ప్రతీక. పోటీల్లో విజేతలుగా నిలిచి తమదైన ప్రత్యేకతను నిలబెట్టుకున్న కవి మిత్రులందరికీ ఎప్పుడు వైద్య సహాయం అవసరమైనా ముందుండి అందిస్తామని సభాముఖంగా ప్రకటించడం వారి విశాల హృదయానికి తార్కాణం.

విశిష్ట అతిథిగా ఉపన్యసించిన అరుణ తేళ్ల ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షులుగా, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలిగా ఉత్కంఠ వాతావరణం సృష్టించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఉదహరిస్తూ, సామాజిక కోణాలను విశ్లేషిస్తూ ఎందరిలోనో నవ్య ఆలోచనలు రేకెత్తించారు.

కర్ణాటకలోని సార్వత్రిక విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి ఆచార్య ఎం. రామనాధం నాయుడు ప్రత్యేక అతిథిగా ధారాప్రవాహ ధాటి చూపారు. భాషా







సంబంధ ప్రస్తావనలు, చారిత్రక అంశాలు, వర్తమాన తీరుతెన్నుల విపులీకరణతో అందరి మదిలోనూ చెదరని ముద్ర వేశారు.

తానా అధికారిక యూట్యూబ్ ఛానల్‌తో పాటు ఫేస్‌బుక్ ఛానల్‌లో, యప్ టీవీ ద్వారా అమెరికా, యూరప్ దేశాల్లో ఈ కార్యక్రమమంతా ప్రత్యక్ష ప్రసారమైంది. ఈటీవీ భారత్, మన టీవీ, టీవీ ఆసియా తెలుగు, ఇతర మాధ్యమాల్లోనూ శని, ఆదివారాల్లో కూడా ప్రసారాలు ఏర్పాటయ్యాయి.

ప్రతి ఒక్కరి కవితను అపార శ్రద్ధాసక్తులతో విని, దీటైన సమీక్ష చేసి, ఎప్పటికప్పుడు సూచనలు సలహాలతో అందరినీ ఆకట్టుకున్నారు చిగురుమళ్ల.

కలాలు విజృంభించాయి, గళాలు విస్తరించాయి. మురహరరావు ఉమాగంధి, గోపిశెట్టి శ్రీధర్, జడా సుబ్బారావు, జంధ్యాల శరత్‌బాబు, ఎస్. రత్నలక్ష్మి, కె. వీణారెడ్డి, రమాదేవి కులకర్ణి, నీరజాదేవి గుడి, శ్రీధర్‌రెడ్డి బిల్లా, జయశ్రీ అన్నమరాజు, ఎంవీఎల్ఎస్ సరస్వతి, సింహాద్రి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరి యాళ్ల, పత్తెం వసంత, పోచిరాజు వెంకట పద్మజ, అనిల్ కొమ్మినేని, అంజలి, పోచం సుజాత, మోటూరి నారాయణరావు, నల్లబాటి రాఘవేంద్రరావు, ఆకుల రఘురామయ్య, కుప్పలి వెంకట రాజారావు, వాల్మీకి శ్రీనివాసులు, పానుగంటి శ్రీనివాస్ రెడ్డి, కె.యల్. కామేశ్వరరావు, మారంరెడ్డి గోపాల్‌రెడ్డి, చంద్రకళ దీకొండ, బందకవి శ్రీనివాస రామారావు...

ఎందరెందరో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, హరియాణాలతో పాటు అమెరికా, మస్కట్, మరెన్నో ప్రదేశాల నుంచి కవి వాణి వినిపించారు.

కవితాలహరి, గానఝరి, పఠనమాధురి మన తెలుగు ఘనతను వేనోళ్ల చాటాయి. తానా మాత్రమే రూపొందించి, నిర్వహించి, ఆదర్శప్రాయమై నిలుస్తుందని మరోసారి నిరూపించాయి. ఆలోచన, ఆచరణల నిర్వచనాలుగా కార్యక్రమం పేరు ఏదైనా ఉందంటే; అది అక్షరాలా ఇదే.

✻



## పండుగలా జరిగిన 23 ఏప్రిల్ 2022- రెండవరోజు 'తానా కవితాలహరి' సభ

తొలిరోజు నవోత్సవం, రెండోనాడు మహోత్సాహం. తానా ప్రపంచ సాహిత్యవేదిక మరింత నిండుదనం సంతరించుకొంది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం సేవాపతాక ఉవ్వెత్తున ఎగసింది.

మూడు రోజుల కవితాలహరిలో భాగంగా శనివారం రాత్రి సైతం కవుల, కవయిత్రుల కలాలూ, గళాలూ పోటీపడ్డాయి.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ఆత్మీయంగా ప్రతివారినీ పేరుపేరునా పలకరించారు. తానా తెలుగువారి కోసం చేస్తున్న కృషి మరీ ముఖ్యంగా భాషా సాహిత్యాలకు చేస్తున్న సేవలు వివరించారు.

తానా పూర్వాధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగుభాషా ప్రియులను ఒకచోటికి చేర్చటం కోసం రెండేళ్ల క్రితం మేము ఈ ప్రపంచ సాహిత్యవేదిక ఏర్పాటుచేయడం జరిగింది. ఇప్పుడు ఆ వేదిక అంజయ్య ఆధ్వర్యంలో మరిన్ని గొప్ప కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉంది అన్నారు.


తానా సాహిత్యవేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర శుభాకాంక్షలున్నాయంటూ అందరికీ ఘన స్వాగతం పలుకుతూ సందేశం అందించారు.

సభాధ్యక్షత వహించిన తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ ఈ సువిశాల కవి గోష్ఠి ఎన్నెన్నో అంశాలను మనముందు నిలుపుతుందన్నారు.

తెలంగాణా బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ముఖ్యఅథితిగా విచ్చేసి సారస్వత ప్రాధాన్యాన్ని ఎంత విపులీకరించారో విని తీరాలి మరి. ఆయన సామాజిక కోణాలన్నింటినీ స్పర్శించారు. ముందురోజు మాదిరే ఇప్పుడూ 27 మందీ వినిపించేవీ భారతీయ సమగ్రతకు నిలువుటద్దం పట్టాలన్నారు.

అమెరికా నుంచి విఖ్యాత కవి, విమర్శకులు డాక్టర్ అఫ్సర్ విశిష్ట అతిథిగా చేసిన ప్రసంగం విస్తృత దృక్పథాన్ని విశదీకరించింది.

ప్రస్తుత సమస్యలూ సంక్షోభాల సమయంలో





ఇటువంటి వేదికలు చారిత్రక అవసరాలన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చిత్రవాణి విభాగ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఐనంపూడి శ్రీలక్ష్మి ప్రత్యేక అతిథిగా ఉత్తేజపూరిత ఉపన్యాస మిచ్చారు.


నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సాహితీచరిత్ర ఆ ప్రసంగంలో పరిమళించింది.

ప్రత్యేక ఆహ్వానితులు, సంగీతకళానిధి కె.బి. శర్మ దేశభక్తి గానాలాపనతో సదస్సు వాతావరణమంతా ఎంతగానో గుబాళించింది.

మరో ప్రత్యేక ఆహ్వానితులు లంకా లక్ష్మీ నారాయణ (యువకళావాహిని అధ్యక్షులు )... రచనా వ్యాసంగం ఏ పరిస్థితుల్లో వెల్లివిరుస్తుందో ఉదాహరణ సహితంగా వివరించారు.

డాక్టర్ మురహరిరావు ఉమాగాంధీ, వెంకటేష్ కిలారు, శిరీష ఊటూరి, తుమ్మల కల్పనారెడ్డి, కుమ్మరి భిక్షపతి, గురజాపు శ్రీరామకృష్ణ, పసుపులేటి నాగమల్లిక, శిరశినహల్ శ్రీనివాసమూర్తి, దాకరపు బాబూరావు, కె.ఎల్. సరోజరెడ్డి, కోరాడ అప్పలరాజు, వెంకు సనాతని, పి.వి.వి.ఎన్. రాజకుమారి, వెలిదండి సుమలత, అవ్వారి ఉమాభార్గవి, బండారి సుజాత, గుండాల రాకేష్, అరుణ పెనుమంత్ర, బండిరాజుల శంకర్, మొహమ్మద్ అఫ్సర వలీషా, గాడేపల్లి మల్లి కార్జునుడు, సాలిపల్లి మంగామణి, కల్వల రాజశేఖర రెడ్డి, పెద్ది భరత్, శిష్టు సత్యరాజేష్, సామల శశిధర్‌రెడ్డి, పోకూరి చంద్రశేఖర్, యనమదల శ్రీదేవి- కవితా పఠనాల పరంపర పలు భావానుభవాల మాలికగా నిలిచింది. వారి విభిన్న ఇతివృత్తాలతో, విశేష అభివ్యక్తీ కరణలతో సాహితీవేదిక తన పేరు ఇంకెంతో చరితార్థం చేసుకుంది.

వ్యక్తులకు కాక, కవితా శక్తియుక్తులకే అత్యధిక ప్రాధాన్యమిచ్చిన తానా అన్నివిధాలా... 'ఉత్సాహ ప్రోత్సాహాల ఖజానా' అంటూ ధన్యవాద చందనా లందించారు.



# TANA Easter Egg Hunt Grand Success

Philadelphia TANA team successfully organized Easter Egg Hunt on April 17th in Evansburg State Park, Collegeville, Pennsylvania. Temperatures in the lower 40s on Sunday morning, punctuated by a stiff wind, didn't keep crowds away from the TANA Easter egg hunt. At the sound of the vigil, more than 70 children raced through Evansburg State Park on Sunday morning amid a field of brightly colored plastic eggs.



TANA Mid-Atlantic Regional Coordinator Sunil Koganti welcomed all the guests and highlighted the activities of TANA and requested all the attendees to support the TANA Programs.

Kids wielding baskets who seemingly combed every inch of ground in search of the eggs. Philadelphia TANA team had scattered 700 plastic eggs throughout the park. Each contained a candy and stickers, the children ranged from toddlers to 10-year-olds. They searched for about 30 minutes, with many of the parents taking cellphone photos and videos. Easter Egg hunt brought a Telugu festive look to the park, and it was more like a family get-together, after the Egg










hunt, everybody participated in various activities from food serving to organize games to cleaning. Mouthwatering dishes prepared by TANA volunteers were another biggest highlight at the event. Everybody appreciated the efforts Philadelphia TANA team for the coordination and thanks to all the people who brought the delicious food and made the event memorable.

Many Thanks to Ravi Potluri, Phani Kantheti, Ranjit Mamidi, Krishna Konagalla, Prasad Krothapalli, Rajeshwari Kodali, Indu Potluri, Yasoda Konagalla, Bhavani Ranjit, Roopa Muddana, Anupama Yalamanchi, and Bhavani Krothapalli in coordinating the event and cooking up delicious food.





# TANA Cricket Championship - 2022



**3,654 Total Runs… 158 wickets… 1x100's… 14x50's… 1-4 wicket haul… 12 Teams!!!**

TANA Championship Cricket-2022 curtain raiser event in Charlotte was a HUGE success. A grand kick-off for our national level cricket tournament.

A huge kudo's to our TANA Appalachian Region Representative Nagamalleswara Panchumarthi and his team to come forward and launch our TANA Championship Cricket Tournament in their region and setup a strong standard on our tournament.

Congratulations to Bindaaz Boys team on Winning the tournament Cup and $1500 cash award.

We really appreciate the winning team (Bindaaz boys) for coming forward and donating $500 from their winning prize money to TANA Foundation.

Congratulations to Phoenix CC team on winning the runner-up trophy and $750 cash award.


Congratulations to the MVP of the tournament– Sagar Melam (Bindaaz boys)

Congratulations to Best batsmen of the tournament- Harsha Reddy (Bindaaz boys) (1ST Centurion of the tournament)

Congratulations to Best bowler of the tournament- Hemanth Lankireddy (Phoenix CC)

Thank you to all TANA leadership - Anjaiah Chowdary Lavu, Venkata Yarlagadda, Srinivas Chand Gorrepati, Purusothama Chowdary Gude, Ravi Samineni, Tagore Mallineni, Srini Yalavarthi, Venu Chava, Siva Chava, Rajesh Yarlagadda, Vinodh Katragunta and all local TANA leadership for attending and supporting this event.










ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
స్వాగతం - సుస్వాగతం
TANA
"UNITED WE PLAY, UNITED WE WIN!"






ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA













We would like to thank Nagamalleswara Panchumarthi and his team- Venky Adusumilli, Ashvin Yadlapalli, Sreedhar Pelluru and Lakshmipathy Julapalli for spending countless amount of time and efforts for planning and conducting this event in proper smooth way where, every player was able to enjoy and compete at high level. We also would like to thank all the volunteers for supporting on organizing this event– Sudheer Bollam, Srinath Ginjupalli, Sai Kilaru, Pranay Reddy Mainampati, Ravi Bojja, Yashwanth Bagam, Satish Nagabhairava and Bala Nallapaneni.

A huge thank you to all the event sponsors– SONA Reality, Pulivarthi Group, Triveni Supermarket, Ishvan Agency and Srinivas Chand Gorrepati. Thank you all for believing the team and supporting this event.

Link to see all the match results, players, stats-

https://www.cricclubs.com/TANACricketChampionship2022


అమెరికా తెలుగు సంఘము
OCIATION OF NORTH AMERICA
TANA
CRICKET
CHAMPIONSHIP
2022
Location:




TANA
Our Youth are Our Heritage
Est. 1977


ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORT
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org











JAGUAR
Location:




అమెరికా
సంఘము






TELUGU ASSO
PULIVAR




Be a member of India's most lavish club,
Also earn assured rentals from day one to 10 years.

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

TS RERA No. P02400003653

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
+919949911000 / +919849066666

# Sponsor for Cricket




We have exciting news to share!!! It gives us immense pleasure to inform everyone that Telugu Association of North America is teaming up with AG FinTax as our National title sponsor for our TANA Cricket Championship-2022. We are very grateful to the AG FinTax team for teaming up with TANA - Telugu Association of North America by sponsoring the national level event.

In demonstration of our gratitude, moving forward we will rename the tournament to 'TANA'S AG FinTax Cricket Cup – 2022' for all TANA regions in recognition of the sponsorship.

AG FinTax will be sponsoring the National winners and runner-up teams prize money at the national level tournament.

We would like to thank Anil Grandhi for joining our team and showing confidence in the event and our team.

Thank you to our President Anjaiah Chowdary Lavu for giving us the free hand in implementing new ideas and events, as well as being a strong pillar.

We would like to recognize and thank our leadership and Sports & Games committee members for making this event/sponsorship happen - Sateesh Vemuri, Ashok Babu Kolla, Raja Kasukurthi, Venkata Yarlagadda, Niranjan Srungavarapu, Raj Yarlagadda, Tagore Mallineni, Nagamalleswara Panchumarthi, Venu Chava.



# TANA AG FinTax Cricket Cup-2022

## CLEVELAND

TANA'S AG FinTax Cricket Cup-2022 is coming to the city of Cleveland!! Cleveland get your gear ready!!!

The City of Cleveland is getting ready to host our TANA'S AG FinTax Cricket Cup-2022. Get your teams ready to be part of this first ever national level tournament.

Dates: May 21-22 and June 4-5

Location: Cricket Practice Field, 6716443, Akron, OH 44310

Please contact the following to register your team-

Ravi Chandra Vadlamudi - 314-556-2614

Saleem Shaik – 203-524-7034

Final winning team will face winning teams from city Columbus, other participating TANA Ohio Valley Region and the winner of the TANA Ohio Valley Region will have a Golden opportunity to participate in our first ever national level TANA'S AG FinTAx Cricket Cup-2022!


YES!!!! There will be CASH prizes and trophies for the winning team and runners up team. Details will be out soon on the cash prizes. We encourage all the cricket lovers to act fast and register your teams by reaching out to the contacts on the flyer.

I would like to thank our TANA Ohio Valley regional coordinator Ravi Chandra Vadlamudi and Saleem Shaik for taking the lead and implementing the event. We would like to thank our TANA Treasurer Ashok Babu Kolla, TANA Foundation Trustee Ravi Samineni, TANA Membership Benefits Co-ordinator Srini Yalavarthi for supporting this event.

We appreciate the huge unconditional support from our local TANA Support - Naresh Boddu, Durga Chettibhaktuni, Sandeep, Venu Chava for bringing this mega tournament to the City of Cleveland!!

For more Information regarding other cities in other TANA regions please reach out to your Local TANA regional coordinators, Raj Yarlagadda, Rajesh CV, Sreedhar Pelluru, VenkataRao Adusumilli, Venu Chava, Ravi Potla.





# TANA BAY AREA SUSHUMNA KRIYA YOGA

## *Event was a Grand Success*




On 1st May, 2022, breaking away from the current trend of zoom events, TANA Northern California Team organized a simple yet most effective 'In-Person' meditation session Sushumna Kriya Yoga, in Fremont, California in association with Divya Babaji Sushumna Kriya Yoga Foundation, India.

This unique meditation session received a huge response from BayArea Telugu Community and all the participants appreciated the content and quality of the meditation/yoga presentation. With popular demand TANA is planning to organize another event soon in the Greater Bay Area, California.

The event lead organizer, Ram thota, Regional Representative, Northern California thanked the main presenter of the event Sri Shiv Shukla Jee, Sri Sri Sri Aatmaa Nanda Mayee Amma Jee for her guidance, Jhansi Jee for her coordination, Mrs. Lakshmi and Mrs. Sravanthi for sharing their personal experiences with Sushumna Kriya Yoga.

TANA Secretary Sateesh Vemuri & Regional Representative Ram Thota, thanked all the event attendees and representatives from TANA, BATA/Virijallu teams, Murali, Sreedhar, Prasad & Hari for their continued support for TANA activities in Bay Area.

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613




# ఏవో......కొన్ని గుర్తొస్తున్నాయి

**వంశీ**

**సితార**

లోపల కెళ్దామని చప్పుడులేని అడుగులేస్తున్నాను. ఆ చీకట్లో మందారచెట్టు దగ్గర నిలబడి సిగరెట్టు కాలుస్తున్న బాబ్జీగారు నన్ను గమనించేరుగానీ, పలకరించలేదు.

అయితే- సినిమా చూసిన వీళ్లందరి మూడ్సూ ఒకేలాగున్నాయన్నమాట. వెనక్కి తిరిగి నడుస్తున్నానా గాలి లేని కటిక చీకట్లో.

దూరంగా ఎక్కడో కుక్క మొరుగుతుంది. తాగేసిన తమిళోడెవడో ఎమ్జీఆర్ పాటని నోటికొచ్చినట్టు పాడుకుంటా పోతున్నాడు. రికార్డింగ్‌నించి అప్పుడే వచ్చినట్టున్నారు బాలూగారు, గేటు తెరుస్తుంటే లోపలికెళ్తుందా టయోటా కారు. ఆ చీకట్లో నడుస్తున్న నేను, 'భయానికి మించిన జబ్బులేదు. ఈ భయంలో చాలా తప్పులు చేసేస్తాము కాబట్టి దాన్ని తరిమేసెయ్యి లోపల్నుంచి. ఏదెలా జరగాలో అలా జరుగుద్ది,' అనుకుంటా నడుస్తుంటే ఇలాంటి పద్ధతి లోనే మాటాడిన రమణమహర్షి గుర్తుకొస్తున్నారు.

కోడంబాక్కం బ్రిడ్జి ఎక్కాల్సినోడ్ని కిందున్న రైల్వే స్టేషన్ వైపెళ్లి పట్టాలు దాటుతా, 'ఎక్కడికెళ్తున్నాను?' అనుకున్నాను.

❇

"నిన్న చూసిన మన సినిమాలో పాటల్లేవు, డైలాగులు కూడా తక్కువ. పైగా కామెడీ సినిమాకాదు. అలాంటప్పుడు ఎలా బాగుంటదీ స్టేజ్‌లో?" అంటా ఆ ఎడిటర్ అనిల్ మల్నాడు అంటుంటే అప్పుడే మూవీయోలాలో పాట చూసిన బాబ్జీగారు బయటికెళ్లి సిగరెట్ కాలుస్తా నిలబడ్డం నాకా ఎడిటింగ్ రూమ్ కిటికీ అద్దాల్లోంచి కనిపిస్తుంది.

ఆయనింటికెళ్లిపోయాక ఎడిటింగ్ జరిగేటప్పుడు రోజువారీగా మా టిఫిన్లూ, భోజనాలకయ్యే ఖర్చుల డబ్బులు పట్టుకొచ్చేడా ఎకౌంటెంటు దేవదత్తు.

రఫ్ ఎడిట్ అయిన ఒకో పాటా రీల్స్‌లో జాయినవుతుంది.

రీరికార్డింగ్ మొదలెట్టడానికి ముందురోజు సినిమా మొత్తం చూస్తారు ఇళయరాజాగారు. అలా చూస్తున్నప్పుడు రీల్స్ మధ్యలో బ్లాంక్‌లుగానీ వస్తే చిరాకుపడిపోతారు. వాళ్ల అసిస్టెంటు సుందర్రాజన్ చెపితే అవి లేకుండా మేనేజ్ చేసేం.

సినిమా మొత్తం చూసేశాక, బయటికొచ్చి నిలబడున్న వాళ్ల మ్యూజిక్ ఇన్‌ఛార్జ్ కళ్యాణంతో రెగ్యులర్ ఆర్కెస్ట్రా గాకుండా స్పెషల్‌గా రేపు కావాల్సిన

సంగీత సాధనాలేవన్నా అవసరముంటే చెప్పేసి కారెక్కేస్తారు.

మర్నాటినించి మా సితార ఆరార్. ఇళయరాజా చూడ్డానికి ఆవేళ మధ్యాహ్నం సురేష్ మహల్లో ప్రొజక్షను ఏర్పాటుచేసేరు. మొన్న చూసినప్పుడు నచ్చని మా జనం రాజాగారొస్తున్నారని తెల్సి మళ్లీ థియేటర్కొచ్చేసి, 'ఆయనేమంటాడో చూద్దాం,' అనుకుంటా ఎదురుచూస్తున్నారు.

అన్న టైముకి ఆగిన ఆ గ్రే కలర్ 3335 అంబాసిడర్ కారులోంచి దిగిన ఇళయరాజా ఇలా థియేటర్లో కొచ్చి కూర్చున్నారో లేదో లైట్లు ఆరిపోడం, షో మొదలవ్వడం జరిగింది.

చూస్తున్న ఆయన ముఖం కనిపించేలా ఎడం పక్క మూలనున్న ఆ వెనకాల సీట్లో కూర్చున్న నన్నెవరూ పట్టించుకోటంలేదు.

ఇంటర్వెల్ టైములో వచ్చిన కాఫీ తాగుతా, "డైరెక్టరెక్కడా?" అన్నారు.

ఆయన పక్కనే కూర్చున్న ఏడిద నాగేశ్వర్రావుగారు "ఇక్కడే. ఎక్కడా చీకట్లో...? ఇదిగో వంశీ," అంటా అరిచేరు.

విన్న నేను లేచి రాజాగారి దగ్గరకెళ్లి నమస్కారం పెడితే, "ఇందాకట్నించీ లేవా?" అన్నారు.

" వెనక సీట్లో కూర్చున్నాను" అన్నాను.

"ఇక్కడ నాపక్కన కూర్చో నిన్ను కొన్ని అడగాలి," అన్నాక, మొదలైన సెకండాఫ్ చూస్తున్నారు. పక్కనే కూర్చున్న నేను మధ్యమధ్యలో ఆయన ముఖం చూస్తున్నానుగానీ ఎలాంటి ఎక్స్ప్రెషనూ కనిపించడం లేదు.

సినిమా అంతా అయిపోయాక నిమిషంపాటు కళ్లు మూసుకు తెరిచినాయన, "రేపట్నుంచి బోలెడంత పని నాకు. చాలా బాగుంది సినిమా," అంటా నా భుజమ్మీద చెయ్యి వేసేటప్పటికి మతులు పోయినట్టు చూస్తున్నారు మావాళ్లు.

విన్న ఆ ఏడిద నాగేశ్వర్రావుగారికి ఏమీ అర్థంగాక, "నిజంగానా రాజా!!!" అన్నారు.

"చాన్నాళ్ల తర్వాత నాకు నచ్చిన సినిమా. కొన్ని





రీళ్లలో అయితే మ్యూజిక్ తప్ప ఇంకేంలేదు. అలా ప్లాన్ చేశాడీ కుర్రోడు," అంటూ ఎదురుగుండా నిలబడున్న ఆ ఇన్‌ఛార్జ్ కళ్యాణంతో, "రేపట్నుంచి ప్రసాద్ 70 ఎమ్.ఎమ్.గానీ దొరుకుద్దేమో చూడు. వీణ పార్థసారధికి పోగ్రాం చెప్పు," అంటూ నాగేశ్వర్రావు గారితో, "అంత పెద్ద స్క్రీన్‌మీద ఈ సిన్మాని చూస్తా చెయ్యాలి ఆరార్," అన్నారు.

ఆనందంతో అదోలాగయిపోయిన నాగేశ్వర్రావు గారు చాలా హుషారుగా కదిలేరు.

"ఆ కుక్కూకుక్కూ సాంగ్ కొత్తగా చేశావ్. అసలెలాగొచ్చిందీ ఐడియా?" అన్నారు ఇళయరాజా.

నవ్వుతా ఆ ఇళయరాజాని చూసిన నాగేశ్వర్రావు గారు, "చాలా అందగత్తెలైన గ్రూపు డ్యాన్సర్లు కావాలి నాకు, అన్నాడీ వంశీ. వాళ్లు అందగత్తెలైతే హీరోయిన్లవుతారు గానీ ఈ డ్యాన్స్ గ్రూపుల్లో ఎందుకు చేరతారు? అనేసి ఆ డేన్సర్స్ ఇన్చార్జతో, రేపు పాటకి కొంచెం బాగున్నవాళ్లని తీసుకురమ్మంటే ఎవరెవర్నో తీసుకొచ్చేడా మనిషి," అంటూ ఆగి నన్ను చూసేరు.

"నేను చేసుకున్న స్కీముకి ఈళ్లు పనికిరారు. యూనిట్ అంతా వెయిట్ చేస్తున్న టైములో ఇప్పుడు చూసిన కాళ్లూ, చేతుల స్కీము అనుకున్నాను అర్జంటుగా," అన్నాను.

సీట్లోంచి లేచిన ఆ ఇళయరాజా నవ్వుతా నన్ను చూసి, "ఇలాగే జరుగుద్దిలే లైఫ్ లో... మొత్తానికి నేను కొత్తగా అనుకుని చేసిన సాంగ్‌ని నువ్వూ కొత్తగా చేశావ్... బాగుంది. రేపట్నుంచి చెపుతానీ సినిమా పని," అంటూ వెళ్లిపోయేరు.

❇

ఆరార్ మొదలైంది ప్రసాద్ 70 ఎమ్.ఎమ్ లో.

తబలా, డోలక్కూ, ఫ్లూటూ జతకలిసిపోయి గోదారి నీళ్లల్లో కొట్టుకుపోతున్న ఆ షాట్ చూసిన మృదంగ విద్వాంసుడైన ఆ శీనాకుట్టిగారు, "ఆ షాట్ అర్థమేంటీ?" అంటా గిటారిస్ట్ సదాశివాన్నడిగేరు.

మరింకేం ఆలోచించని ఆ సదాశివన్, "అదో ఏబ్‌స్ట్రేక్ట్ షాట్," అన్నాడు.

అర్థంగాని ఆ శీనాకుట్టి, "అంటే?" అన్నారు.

నవ్వేసిన సదా, "దాన్ని చూసి, ఎవరికి తోచిన విధంగా వాళ్లు అర్థం చేసుకోవడమే ," అన్నాడు.

"నీకేం తోచిందో చెప్పు?" అన్నారు శీనాకుట్టి.

"ఏముంది! సంగీతం, నాట్యం ప్రేమతో మమేకమయ్యి ఈ గోదావరిలో వీరవిహారం చేస్తున్నాయన్న అర్థమనుకుంటాను," అన్నాక ఫ్లూటిస్ట్ సుధాకర్ని పిల్చిన ఇళయరాజా ఎయిట్ బార్స్ బిట్‌కి హిందోళంలో కంపోజ్‌చేసిన నోట్స్ చెప్పారు.

టేక్ జరుగుతున్నప్పుడు ఆ మ్యూజిక్‌తో ఆ షాట్‌ని సింక్ చేసుకున్న శీనాకుట్టి, మన సదా సబబుగానే చెప్పేడు అనుకున్నాడో ఏంటో ఎటో చూస్తా థియేటర్ బయట గార్డెన్‌లోకెళ్లిపోయేరు.

బయటి ప్రపంచంలోకెళదామా వద్దా అంటూ ముందూ వెనకాడుతుందా కోకిల. ఆ రీలు చూస్తున్న ఇళయరాజా దగ్గరకెళ్లి ఆ మధ్య నేను చూసిన జి.వి. అయ్యర్ కన్నడ సినిమా హంసగీతేకి మ్యూజిక్ డైరెక్టరైన మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు చేసిన కోరస్ కాంపోజిషన్ గురించి చెపుతుంటే వినీ విననట్టు ఎటో చూస్తున్నారా రాజాగారు.

తర్వాత మానిటర్లో ఆ షాట్‌మీద నేనడిగిన కోరస్ ఇళయరాజా స్టైల్లో సింగర్స్ పాడ్తుంటే, 'ఇందాక నువ్వడిగిన మ్యూజిక్ ఇలాగే కదా?' అంటా నావేపు చూడ్డంతో నా మనసంతా మనోహరం అయిపోయింది.

అయితే ఆ మ్యూజిక్ పని, వెనకటికి నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన సీతాకోకచిలుక సినిమా

అంత స్పీడ్‌గా కాకుండా కొంచెం స్లో అవుతుంది. అందుక్కారణం ఏంటంటే ఆయనకి ఈమధ్యే హెర్నియా ఆపరేషన్ అవ్వడం. ఒక గంట పనిచేస్తే ఇంకో గంట రెస్ట్ తీసుకోవాలి. చేతులు అదీ పైకెత్తి కండక్ట్ చెయ్యకూడదు. ఇదీ డాక్టర్ పెట్టిన కండిషన్. అలా రెస్ట్ తీసుకుంటున్న టైములో కూడా ఆయన వాడే సన్నటి రీఫిల్ పెన్ తీసుకుని తను స్కోర్ రాసుకునే పుస్తకంమీద ఏదో రాసుకోడం మొదలెట్టేరు గానీ, ఆ రాసేది నా సితార సినిమాకి సంబంధించింది కాదు. ఒకరోజు పిల్చిన ఆర్కెస్ట్రాలో వైలెన్సు, చెల్లో, డబుల్ చేస్తూ ఉండటంతో తను కొత్తగా రాసిన నోట్స్‌లో ఒక పీస్ వాళ్లకి చెప్పి ప్రాక్టీస్ చేసి వాయించ మన్నారు.

అది వింటున్న నాకు మొజార్ట్ సింఫనీలు గుర్తు కొస్తున్నాయి. ఇంక లోపల ఆగక అడిగితే చెప్పారు కొత్తగా తనకి ఐడియా వచ్చిన ప్రయివేటు మ్యూజిక్ ఆల్బమ్ గురించి. దానికాయన పెట్టిన పేరు, 'హౌ టు నేమ్ ఇట్.' చెప్తున్నది నాతోపాటు విన్న నాగేశ్వ్రావుగారు, "పోస్టర్ డిజైన్లు చాలా బాగా ప్లాన్ చేస్తాడీ వంశీ. మా *శంకరాభరణం, సాగరసంగమం* సినిమా లకి కొన్ని చేసేడు. సీతాకోకచిలక్కయితే మొత్తం డిజైన్లన్నీ ఇతనే ప్లాన్ చేసేడు రాజా," అన్నారు.

"అలాగా! " అంటా నావేపు చూసి, "అయితే ఈ ఎల్.పి. రికార్డ్ కవర్ డిజైన్ నువ్వు చెయ్యి," అన్నారు ఇళయరాజా.

ఆవేళ సాయంత్రం ఆయన రెస్ట్ తీసుకుంటున్న టైములో ఒక ఖాకీసంచితో వచ్చిన మనిషిని రాజాగారి దగ్గరకి తీసుకొచ్చిన ఏడిద నాగేశ్వర్రావుగారు, "ఇతను విశాఖపట్నంనించొచ్చాడు. ఫ్లూట్ వాయిస్తాడు," అన్నారు.

"అయితే ఏదన్నా వాయించు," అన్నారు రాజా గారు.

సంచిలోంచి తీసిన ఆ మిడిల్ ఫ్లూట్‌మీద ఏదో బిట్ వాయించేడతను.

ఇంప్రెస్ అయిన ఇళయరాజా తనిప్పుడు రాస్తున్న హౌ టు నేమ్ ఇట్‌లో ఒక ఫ్లూట్ పీస్ తాలూకు నోట్స్ ఇస్తే, అలా గార్డెన్లో వేపచెట్టు కిందికెళ్లి ప్రాక్టీస్ చేసొచ్చిన అతను వాయించేడు.

విన్న రాజాగారు, "నా దగ్గర సుధాకర్ అని ఒక ఫ్లూటిస్ట్ ఉన్నారిపుడు. ఇద్దరు కావాల్సొచ్చినపుడు నువ్వు వద్దూగాని. మా కళ్యాణానికి నీ అడ్రసు, ఫోన్ నెంబర్ ఇచ్చెళ్లు. అన్నట్టు నీ పేరేంటీ?" అన్నారు.

"నవీన్," అన్నాడతను.

ఆ తర్వాత 'ఫ్లూట్ నవీన్'గా ఫేమస్ అయ్యిం దాయనే.

*

ప్రసాద్ 70 ఎమ్.ఎమ్. ఇన్‌ఛార్జ్ లూయిస్ బాబు గారిచ్చిన డేట్లు అయిపోడంతో ఇళయరాజా గారెప్పుడూ చేసే ప్రసాద్ స్టూడియోలో ఉన్న ఆ ఓల్డ్ థియేటర్‌లోకి మారింది మా ఆరార్ ప్రోగ్రాం.

ఆ రాత్రి నేనేదో కాంప్రమైజై తీసేసిన శరత్‌బాబు కోటు విప్పితే కనిపించిన చిరిగిన చొక్కా సీన్‌కి మహాద్భుతమైన మ్యూజిక్ రాసిన ఇళయరాజాగారు ఆ నోట్సు వీణ ప్లేయర్ పార్థసారధికిచ్చేరు.

రేవతి రాగంలో చేసిన ఆ వీణ బిట్ సినిమా మొత్తంమీద గొప్పది.

ఆ విధంగా ఆ రాత్రి మేం చుట్టేసిన ఆ సీన్‌కి తన సంగీతంతో ప్రాణం పోసేసేరు ఇళయరాజాగారు. ఇదే రఘుతో చెపితే, "నువ్వనుకున్నట్టుగానీ తీస్తే ఇంకెంత గొప్ప మ్యూజిక్ వచ్చునోగదా," అన్నాడు.




నిన్నటి నీడల్లోంచి రేపటి వెలుగుల్లోకి!

అదాయన సెంటిమెంటంట. టైటిల్ మ్యూజిక్ చిట్టచివర్లో చేస్తారు. ఆనాడు వాహినీ నైన్త్ ఫ్లోర్‌లో వీణ మెట్లమీద పాకే షాట్‌ని టైటిల్స్‌లో వేసేను. దానికాయన శుద్ధ ధన్యాసిలో కంపోజ్ చేసిన బిట్‌ని చాలా అందంగా వాయించేడా వీణ పార్థసారధి.

గౌరీ మనోహరి, ఉదయ రవిచంద్రిక, శుద్ద దన్యాసీ, రేవతీ, హిందోళం, సింధుభైరవీలాంటి రాగాల్లో వినిపించే సంగీతమంటే ప్రాణం నాకు. అది ఇప్పట్నుంచి కాదు, పరమ చిన్నప్పుడెప్పుడో మా అమ్మమ్మగారి బలభద్రపురం నించెళ్లి పందలపాక వెంకటకృష్ణాలో లవకుశ సినిమా చూసినప్పట్నుంచీ అనుకుంటాను. అయితే అప్పుడీ రాగాల పేర్లు తెలీవు మరి.

అలాంటి రాగాలు కొన్ని ఈ సితారలో వినిపిస్తుంటే తీపితోపాటు రకరకాల సుగంధ పుష్పాలు కలగలిసిన జ్ఞాపకాల పరిమళం నా మనసుని తాకుతుంది.

అలాంటి ఆరార్ తో ఒకో రీలూ నిండిపోతా సినిమా రంగు మొత్తం మారిపోతుంటే అంబరాన్నంటుతున్నాయి నాలో సంబరాలు అంటా ఆది తాళంలో పాడుకోబుద్దేస్తుంది.

అద్భుతమైన ఇళయరాజా ఆరార్ కార్యక్రమం ఆ రాత్రితో పూర్తయ్యేకా మర్నాటి పొద్దుట్నుంచీ ఫైనల్ మిక్స్ ఆ ప్రసాద్ 70 ఎమ్.ఎమ్‌లో.

చీఫ్ సౌండ్ ఇంజనీర్ రామనాథన్‌గారి ఆధ్వర్యంలో ఒక్కో రీలూ మిక్సవుతా వస్తుంది. ఆయనకి అసిస్ట్ చెయ్యడానికి కలకత్తానించి కొత్తగా వచ్చిన బోస్ అనే కుర్ర ఇంజనీరు సంబరపడిపోయి చూస్తా ఒకో రీల్లో కథ అడుగుతున్నాడు నన్ను.

*

సితార సినిమా ఫస్ట్ కాపీ ప్రసాద్ ఫిల్మ్ లేబొరేటరీస్‌నించి బయటికొచ్చిందా రాత్రిపూట.

నిర్మాత ఏడిద నాగేశ్వర్రావుగారి ఫ్యామిలీతో పాటు కల్సి చూసిన నాకు తలకి ఆపరేషనయ్యాకా హీరోని కొండమీద నడిపించే సీను... నేను రాసి, తీసిందే అయినా నాకే ఇబ్బందిగా ఉంది చూడ్డానికి. రేపు జనమేమంటారో? మొన్న సినిమా క్లైమాక్స్‌లో చిరంజీవి 'గీతా' అంటా అరిచే షాట్‌కి చేసిన అల్లరి మళ్లీ చెయ్యరుగదా? అనిపించడంతో భయమెయ్యడం మొదలైంది... నాకేదో అవ్వబోతుందన్న భయం.

లక్ష్మీ ఫిలింస్ లింగమూర్తిగారు, అల్లు అరవింద్, కె.ఎస్. రామారావు, కె. రాఘవేంద్రరావుగారూ ఇలా చాలామంది ప్రముఖులు చూసేరు సినిమాని.

పనిగట్టుకు చూసిన కమలహాసన్, వీణమీంచి చిలకెళ్లినంత ఇంటిలిజెంట్‌గా లేదు మిగతా సినిమా అంటా నవ్వి మాటాడేకా... 1957లో స్వీడిష్ ఫిల్మ్ మేకర్ ఇగ్మార్ బర్గ్మెన్ తీసిన 'సెవెన్త్ సీల్' సినిమా గురించీ, దాని సినిమాటోగ్రాఫరైన గన్నర్ ఫిష్చెర్ క్రియేటివ్ వర్క్ గురించీ ఎక్కువ మాట్లాడేరు.

అట్లూరి పూర్ణచంద్రరావుగారు చెపితే భార్యతో పాటొచ్చిఈ సినిమా చూసిన అమితాబ్‌బచ్చన్,




'ఏదన్నా ఇన్స్టిట్యూట్ స్టూడెంటువా?' అన్నారు నన్ను.

కాదంటా చిరునవ్వేను.

రఘుకీ నాకూ మధ్యలో నిలబడ్డ భానుప్రియని దగ్గరకి పిల్చి సినిమాకంటే ఎక్కువగా తనని మెచ్చుకున్నారు.

ఎమ్.ఎమ్. థియేటర్లో సినిమా చూసిన కె. విశ్వనాథ్‌గారు, "నాకు చెప్పిన కథకంటే బావుంది సినిమా," అన్నారు.

ఇలా చూసినోళ్లు తోచింది చెపుతుంటే ఆ సాయంత్రం నాగేశ్వర్రావుగారింటికొచ్చిన పి.ఆర్.ఓ. అర్జునరావు, "సినిమా టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది," అన్నారు.

అతనెళ్లిపోయాక నన్ను పిల్చిన నాగేశ్వర్రావుగారు, "ఫస్టాఫ్‌లో సైలెంట్ సీన్స్ కొన్ని ట్రిమ్ చెయ్యాలయ్యా నువ్వూ," అంటా ఏమేం తీసెయ్యాలో చెప్పేరు.

"సినిమాకి ప్రాణమే ఆ సీన్లు గదండీ," అన్నాను.

"చూసిన మన బయ్యర్స్ ఫోన్లు చేస్తున్నారయ్యా అవి తీసెయ్యమనీ."

"అసలీ సినిమా ఎవరికన్నా బావుందీ అంటే ఆ పొయిటిక్ పార్ట్ వల్లే," అనేసి నేను ఎంత మాటాడినా కుదర్లేదు.

ఎడిటర్ అనిల్ మల్నాడ్‌ని తీసుకుని విక్రమ్ స్టూడియోలో ఉన్న ఆ ఎడిటింగ్ రూమ్‌లోకెళ్లిన నేను, ఎమ్వీ రఘు అద్భుతమైన ఫోటోగ్రఫీ, ఇళయరాజా పరమాద్భుతమైన సంగీతంతో నిండిపోయున్న ఆ పొయెటిక్ పార్ట్‌ని ముద్దొచ్చే చంటిపిల్ల మెడ నరికేసినట్టు నరికేస్తుంటే ట్రిమ్మింగ్ మార్కులేస్తున్న ఆ అనిల్ "అందాలన్నీ అవతలికెళ్లిపోతున్న అస్తిపంజరంలాగవుతుంది సినిమా," అంటున్నాడు కన్నడంలో.

కళ్లు మూసేసుకున్న నేను, "ఇది వ్యాపారం. ఆ బయ్యర్స్ డిక్టేట్ చేస్తుంటే పాపం ప్రొడ్యూసర్‌గారేం చేస్తారు?" అన్నాను.

*

సితార సినిమా విడుదలైన తేదీ 12 ఏప్రిల్ 1984.

అపుడు మంచుపల్లకీ రిలీజైన థియేటరే. విజయవాడలో ఆ శైలజాలోనే ఈ సితార కూడా అయ్యింది.

అయితే దీంతోపాటు అప్సరలో అనుకుంటాను జంధ్యాలగారి ఆనందభైరవి రిలీజయ్యింది.

మా సితార మార్నింగ్‌షో అయ్యేక టాక్ కనుక్కోడానికి లక్ష్మీ ఫిలింస్ ఆఫీస్‌కెళ్తే అక్కడోళ్లు చెప్పింది...


'ఏదో ఉందిలే. పాటలు బాగున్నాయిగానీ కామెడీ అస్సలు లేదు. ఆ పక్కన చూడండి ఆనందభైరవిలో సుత్తి వీరభద్రరావు, వేలూల ప్రాస కామెడీ హాలంతా అదరగొట్టేస్తుంది. ఆ సూపర్‌హిట్టు సినిమాతో పోలిస్తే మనది వీక్.'

నీరసంగా ఆ లక్ష్మీ ఫిలింస్ ఆఫీస్‌మెట్లు దిగుతుంటే కింద ఎదురొచ్చిన లక్ష్మణరావు బాబాయ్ మా బ్యాచ్‌ని లంచ్‌కి పిల్చేడు వాళ్లింటికి.

ఫిల్మ్ ఇండస్ట్రీలో అంతా 'బాబాయ్' అంటా పిల్చే ఆ లక్ష్మీ పబ్లిసిటీస్ ఈడ్పుగంటి లక్ష్మణరావు గారింట్లో ఆ మధ్యాహ్నం భోజనాల కార్యక్రమం అయ్యాక అక్కడున్న గాడ్రేజ్ కుర్చీ లాక్కుని ఒక మూల కూర్చున్న నా భుజమ్మీద చెయ్యిపడింది. చూస్తే లక్ష్మణరావు బాబాయ్.

"కంగారుపడకురా అబ్బాయ్. నువ్వు చాలా కష్టపడి చేసిన ఈ సినిమా నిన్ను దగా చెయ్యదు. ఇంతకుముందు సీతాకోకచిలక సిన్మాకి కూడా ఇలాగే అయ్యిందిగదా? ఫస్ట్ వీక్ అంతా ఇలాగే మాటాడేరు. రేపొద్దుట ప్రెస్‌మీట్ పెడ్తున్నాను. నువ్వు తప్పకుండా ఉండాలి," అంటా టవల్‌తో చెయ్యి తుడుచుకుంటూ వస్తున్న నాగేశ్వర్రావుగారి దగ్గర కెళ్లేరు.

మర్నాడు విజయవాడ బయటెక్కడో తోటల్లో ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌కి చాలామంది ప్రముఖులతో పాటు సాహితీకారులు రెంటాల గోపాలకృష్ణ కూడా వస్తే ఆయనకి నమస్కారం చేసిన ఏడిద నాగేశ్వర్రావుగారు, "మీరు అనువాదం చేసిన గొగోల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నాటకం ఆ రోజుల్లో వేం



చాలాసార్లు ఆడాం మా కాకినాడలో," అన్నారు.

నవ్విన ఆ రెంటాల, "అవును... చాలా ఏళ్లయి పోయినా నాకు గుర్తుంది. బళ్లారి రాఘవ కళాసమితి మీ నాటక సమాజం పేరు?" అన్నారు.

"ఔనండీ భలే గుర్తు పెట్టుకున్నారే," అన్నారు నాగేశ్వర్రావుగారు.

నవ్వేసిన గోపాలకృష్ణగారు, "ఇంకా కొన్ని గుర్తున్నాయి. నా ఇన్‌స్పెక్టర్ జనరల్‌తోపాటు ఆత్రేయగారి కప్పలు కూడా ఎక్కువ ఆడేవారు కదా మీరు? అప్పుడు మీ సమాజంలో నటులెవరు? హీరోయిన్‌గా ఎవరు చేసేవారు?" అన్నారు.

"హీరోయిన్ వేషం జగపతి పిక్చర్స్ ప్రొడ్యూసరూ నా ఫ్రెండూ అయిన వి.బి. రాజేంద్రప్రసాద్ వేసేవాడు. హీరో క్యారెక్టరు హరనాథ్. నేను ముసలి వేషాలు," అనేసి చెప్పుకుంటూ పోతున్న మా ఏడిద నాగేశ్వర్రావుగారు, "రాజేంద్రప్రసాద్ తను తీస్తున్న ఫస్ట్ పిక్చర్ అన్నపూర్ణలో మేజర్ క్యారెక్టర్ వెయ్యడానికి నన్ను మద్రాసు పిలిస్తే వెళ్లి అక్కడే సెటిలైపోయాను," అన్నారు

నవ్విన ఆ రెంటాల గోపాలకృష్ణ, "మరందులో క్యారెక్టర్ చేశారా మీరు?" అన్నారు.

"లేదండీ క్యారెక్టర్లో చాలా ఇన్వాల్వ్ అయిపోయి డైలాగ్ చెపుతున్నప్పుడు నా కిందిపెదవి పక్కకెళ్లి పోతుంటే చాలా రిహార్సల్సు చేయించిన డైరెక్టర్ వి. మధుసూధనరావుగారు జగ్గయ్యగార్ని పెట్టుకున్నారు చివరికి," అంటా చెపుతుంటే వింటున్నాను నేను.

లక్ష్మణరావు బాబాయ్ అన్నట్టే వారం తర్వాత బాగా పికప్ అయిన మా సితార హండ్రెడ్ డేస్‌దాకా వెళ్లిపోయింది.

ఆవేళ మధ్యాహ్నం నాగేశ్వర్రావుగారింటి హాల్లో ఫోను మోగుతుంటే అక్కడెవరూ లేక నేనెళ్లి లిఫ్ట్ చేసేను.

భానుప్రియ.

"చాలా బిజీగా ఉన్నట్టున్నావ్?" అన్నాను.

"ఔను. నా డేట్సు ఎస్.పి. వెంకన్నబాబుగారు చూస్తున్నారు," అంది.

"చిరంజీవి, శ్రీదేవిలాంటోళ్ల డేట్లు చూసే ఆ వెంకన్నబాబంటే మాటలు కాదు," అన్నాను.

"అన్నట్టు చిరంజీవిగారి పక్కన హీరోయిన్ వేషాలు రావడంలేదు... నాది గ్లామర్ ఫేస్ కాదేమో," అంది.

"ఏమో! నీ ఫేస్‌లో నాకు అన్ని కనిపిస్తాయి... అవునూ ఎందుకు ఫోన్ చేసేవ్? నాగేశ్వర్రావుగారితో మాటాడాలా? ఆయన బెడ్‌రూమ్‌లో ఉన్నారు. మధ్యాహ్నం నిద్ర. పనేంటో చెబితే లేచేక చెపుతాను," అన్నాను.

"ఏంలేదు మన సినిమాలో జాతర సీనుకి కట్టుకున్న ఆ చీర నాకిచ్చేస్తే సెంటిమెంటుగా దాచుకుంటాను. అందుకోసమే ఈ ఫోను," అంటుంటే నవ్వేసేను.

"ఎందుకా నవ్వు?"

"అది అరవై రూపాయిల వాయిల్ చీర. పైగా చాలాసార్లు ఉతకడం వల్ల రంగు వెలసిపోయింది కూడాను."

"అయినా పర్లేదు. ఆ చీరతో బోల్డన్ని గోదావరి జ్ఞాపకాలు. అది నాకు కావాలి."

"అలాగే .ఆ దోబీ మరిడియ్యని పిల్చి ఆఫీస్‌పైన పెట్టేసిన కాస్ట్యూమ్స్ బాక్సులు దింపించాలి."

"ఏం పడతారో ఆ చీర నాకు గిఫ్టివ్వండి."

"అలాగేగానీ పోలవరం దాటేకా కంపెనీ రేవు దగ్గర గోదాట్లో ఇసకపాయమీద షాటు. అదే చీర కట్టుకున్న నువ్వూ, సుమన్ నావలో వెళ్లి ఆ పాయ దగ్గర దిగి ముందుకు పరుగెట్టాలి. ఆ టైములో నీళ్లలో మునిగినప్పుడు ఆ చీర మొత్తం తడిసిపోయింది గుర్తుందా?"

"అదొక్కటే కాదు ఇంకా చాలా గుర్తున్నాయి ఆ చీరతో. అందుకే అడుగుతున్నాను... ఆ సాంగు చూస్తున్నప్పుడల్లా ఇప్పుడు మీరన్న ఆ పొడుగాటి ఇసకపాయ షాటెంతో బాగుంటది. చాలా బాగా తీశారు."

"ఆ గొప్పదనం కెమెరామెన్ రఘుది."

"అదిసరే. మళ్లీ మీ మహల్లో కోకిల లాంటి కథొకటి రాసి అందులో నాకో గ్లామరస్ హీరోయిన్

క్యారెక్టర్ రాయొచ్చుగదా?" అంటుంటే ఆ మహల్లో కోకిల రాయడానికి పడ్డ నా స్ట్రగులూ, సస్పెన్సూ గుర్తురాడంతో మనసు అదోలాగయిపోయింది. సడన్‌గా సైలెంటయిపోయిన నేను మరిక మాటాడకుండా అలాగుండిపోయేను. అవతలపక్కనించి, 'హలో... హలో,' అన్న ఆ మనిషి డిస్‌కనెక్ట్ చేసేసింది.

"ఎవరితోనయ్యా ఆ మాటలూ?" వెనకనించి వినిపించడంతో తిరిగి చూశాను. నిద్ర లేచిన నాగేశ్వ్రరావుగారు సిగరెట్టెలిగించుకుంటూ వస్తున్నారు.

విషయం చెప్పేను.

హాల్లో డైనింగ్ టేబుల్‌మీద మధ్యాహ్నం ఖాళీ అయిన కూరల గిన్నెలు తీస్తున్న జయలక్ష్మిగారు, "అయ్యో! దానికేం భాగ్యం! ఆ చీర తీయించి ఆళ్లింటికి పంపిస్తాన్లే," అన్నారు.


ఆ సాయంత్రం పైకెళ్లి వాళ్ల బాల్కనీలో కూర్చున్న నేను, 'ఈసారి మహల్లో కోకిల కాదు దానికి పూర్తిగా కాంట్రాస్ట్ కథ రాయాలి...' అనుకుంటుంటే కన్నడ డైరెక్టర్ కాశీనాధ్ అపరిచిత సినిమా గుర్తుకొస్తుంది.

ఇంతలో అక్కడికొచ్చిన ఎమ్వీ రఘుతో భానుప్రియ ఫోన్ చేసిన సంగతి చెపుతుంటే కళ్లు మూసుకున్న రఘు, "ఎవర్ని కల్సినా మీ సితారలో ఆ భానుప్రియ కళ్లు ఎంత బాగున్నాయ్ అంటున్నారు. నిజమే! మిడిగుడ్లు అంటూ అపార్థం చేసుకున్నాను... ఎప్పుడన్నా తనకి ఫోన్ చెయ్యాలి," అంటా తను రియలైజ్ అవుతుంటే కిందనించి టీ పంపించేరు జయలక్ష్మిగారు.

*

హ్యాపీగా గడుస్తున్నాయి రోజులు.

ఈ సితారని శ్రీదేవి హీరోయిన్‌గా హిందీలో చేద్దామనొచ్చారో నిర్మాత. అది విన్న నాగేశ్వ్రరావుగారు నన్ను పిల్చి, "కొత్తోళ్లతో బడ్జెట్ ప్రాబ్లమ్ వల్ల నువ్వనుకున్నంత గొప్పగా తియ్యలేకపోయాం. ఏ కాంప్రమైజూ కాకుండా నువ్వు తీసుంటే ఇదో కావ్యం అయ్యేదేమో!" అంటా ఆగి, "ఆ వెర్షన్ చెయ్యి. హిందీ గాబట్టి బడ్జెట్టు లిమిటేషన్లుండవు," అన్నారు.




శ్రద్ధగా విన్న నేను, "మీరు చెప్పింది నిజమేగాని, తీసిందే మళ్లీ ఏం తీస్తాం? అసలు ఇంట్రస్ట్ ఎక్కడ్నుంచొస్తుంది? మా గురువు భారతీరాజాగారన్నట్టు ఇదో సోమారివేల (బద్ధకపు పని)," అంటా లేచేను.

సితారతో నాకు చాలా దగ్గరైపోయిన ఇళయరాజాగారి క్లోజుగ్రూపులోకి చేరిపోయేను. అంతా తమిళోళ్లే. తెలుగు నేనొక్కడ్నే. అయినా నన్నెప్పుడూ అలా చూడని వాళ్లంతా... రా...రమ్మంటా వాళ్లలో కలిపేసుకున్నారు.

ఆవేళ ఇళయరాజాగారి దగ్గరకెళ్లిన నేను మధ్యాహ్నం ఆయన్తోపాటు భోజనం చేస్తా, "సితార రష్యన్ భాషలోకి డబ్ చేశారంట," అన్నాను.

"ఔనా! వింటుంటే నాకు చాలా సంబరంగా ఉందిరా... ఈసారి మళ్లీ సితారలాంటి సినిమా తియ్యకూడదు నువ్వు," అంటా వార్నింగిచ్చి, "జీవితంలో ఎలాంటి డైవర్షన్సూ అవ్వొద్దు," అన్నారు.

అదే ప్రసాద్ స్టూడియోలో ఆయనకోసం కట్టిన డీలక్స్ థియేటర్‌లోకెళ్లి కూర్చుంటే అప్పుడే వచ్చిన తమిళ ప్రొడ్యూసర్ 'కోవై తంబి'కి పరిచయం చేసి, "ఈడు తీసిన సితార చూశావా అన్నా?" అన్నారు.


చూశానంటూ నవ్విన కోవై తంబిగారు, "కథ నీదేనా?" అన్నారు.

"ఔను," అంటా ఆ మహల్లో కోకిల రాయడానికి వెనక కథని గుర్తుచేసుకోవడం మొదలెట్టేను.

ఐపోలేదింకా...



కథ



# నాగరికత

✻ భగవంతం



భగవంతం మొదటి కథ వెయిటింగ్ ఫర్ యాద్‌గిరి 2006లో వార్త ఆదివారం అనుబంధంలో అచ్చయింది. ప్రకృతిని ప్రేమించే ఈయన మొదటి కథాసంపుటి లోయ చివరి రహస్యం ప్రచురణలో ఉంది. అప్పుడప్పుడు కవిత్వం రాస్తుంటారు. ఎల్.ఐ.సి.లో ఉద్యోగం. నివాసం కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.

'ఇక నా పని అయిపోయింది' అనుకున్నాడతను.

ఇంత ఎత్తు జలపాతం పైనుండి కాలుజారిపడి మరణి స్తానని కొన్ని క్షణాల క్రితం ఊహించలేక పోయాను అనీ అనుకున్నాడు.

ప్రపంచమంతా తిరిగి చూడాలన్న నా జీవిత లక్ష్యం ముప్ఫై ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని ఈ మారు మూల ప్రాంతపు జలపాతం కింద నీటిబుడగలా పేలి పోతుందని కలలోకూడా అనుకోలేదు అని కూడా అనుకున్నాడు.

అతని శరీరం శరవేగంగా జలపాతపు నీటి హోరులోంచి కిందికి దూకుతోంది. పడడం పడడం ఎలాంటి రాయిమీద పడి శరీరం ఛిద్రమైపోతుందో...

ఆ ఊహకే ఒళ్లు జలదరించింది అతడికి. గట్టిగా కళ్లు మూసుకున్నాడు.

బుడుంగ్...మనే పెద్ద శబ్దంతో జలపాతపు అడుగున ఉన్న నీళ్లలో పడ్డాడు.

తలకిందులుగా వంద అడుగుల లోతులోకి వెళ్లిన శరీరాన్ని వెనక్కి తిప్పి పైకి అడ్డంగా ఈదు కుంటూ నీటి ఉపరితలానికి చేరుకున్నాక కానీ అతనికి తాను బతికిపోయాను అన్న నమ్మకం పూర్తిగా కలగలేదు.

అప్పుడే నోట్లోకి చేరుతున్న నీళ్లను బయటకు వదిలి గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు. బతుకుజీవుడా అనుకున్నాడు. నవ్వొచ్చింది. గట్టిగా అరిచాడు, బతికి పోయిన ఆనందాన్ని గుర్తుచేసుకుంటూ. తలతిప్పి జలపాతంవైపు చూశాడు. ఆకాశం నుండి ఊడిపడ్డట్లు వేల అడుగుల ఎత్తు నుండి మహోధృతంగా దూకు తోంది అది. నీటి తుంపర్ల వల్ల దృశ్యం మసక మసగ్గా అస్పష్టంగా ఉంది.

అటూ ఇటూ చూశాడు, ఒడ్డులాంటిదేమైనా కనిపిస్తుందేమోనని.

కనుచూపుమేరలో అలాంటిదేమీ కనిపించ లేదు. దూరంగా దట్టమైన అడవి దాని వెనుక ఇంకా దూరంగా ఎత్తయిన పర్వతాలు కనిపించాయి.

అటువైపు ఈదడం మొదలుపెట్టాడు. ఎలాగైనా సరే ఒడ్డుకి చేరుకుంటే ఏదోరకంగా బయటపడొచ్చు అన్న ధైర్యంతో ఒక చేత్తోనూ- తనని వెదుక్కుంటూ ఆఫ్రికా టూరిజం డిపార్టుమెంటు వాళ్లు వచ్చేలోపు తను ఏ క్రూరమృగం కంట్లోనో పడితే పరిస్థితి ఏంటీ అన భయంతో మరో చేత్తోనూ ఈదు తున్నాడు. అంత ఒంటరితనాన్ని సృష్టిస్తున్నాయి ఆ పరిసరాలు.

గతకాలపు జీవితమంతా అతని కళ్ల ముందు మెదిలింది.

అనాధ అయిన తనని స్వచ్ఛందసంస్థలు పెంచి పెద్దజేయడం, చదువులో చురుకుగా ఉండడం వల్ల అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీలో ఆంత్ర పాలజీ (మానవశాస్త్రం)లో పీహెచ్.డీ చేసేంతవరకు విద్యాభ్యాసం కొనసాగడం...

ఆ తర్వాత ఢిల్లీ జెఎన్‌యూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరడం, సెలవుల్లో ప్రపంచ పర్యటనలో భాగంగా ఆఫ్రికా ఖండంలోనే అత్యంత ఎక్కువ విస్తీర్ణం కలిగిన దట్టమైన కాంగో బేసిన్ అడవుల్లోని మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ జలపాత సందర్శనానికి రావడం...

నిన్న సాయంత్రం తోటి టూరిస్టులతోపాటు సూర్యాస్తమయవేళ ఈ జలపాత దృశ్య సౌందర్యం చూసినప్పటికీ, ఉదయపు ప్రకృతిలో దీని సౌందర్యం ఎలా ఉంటుందో చూడాలని తెల్లవారుఝామున నిద్రలేచి మార్నింగ్ వాక్ చేసుకుంటూ టూరిజం కాటేజీ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతం పైభాగం దగ్గరకి రిసెప్షన్లో కూడా చెప్పకుండా ఒంటరిగా రావడం...

నిర్మానుష్యంగా ఉన్న ఆ జలపాతపు పైభాగాన పిసరంత పాకురు, నాచు లేకుండా ఉన్న స్వచ్ఛమైన నీళ్ల కింది చిన్న చిన్న రాళ్లమీద నగ్న పాదాలతో అడుగులు వేసుకుంటూ మనుషులు నడవని దారి లోంచి వెళ్లి మరో కోణంలోంచి మహోద్రేకంగా కిందికి దూకుతున్న జలపాత దృశ్యాన్ని అంచు నుండి చూడాలని ఆశ పడటం...

మనుషులను నమ్మినట్లే రాళ్లను కూడా నమ్మి ముందడుగు వేయడంవల్ల జలపాతం మొదలయ్యే చోటుకి ఇవతల పాకురుపట్టిన ఒక పెద్దరాయి మీద అడుగుపడి జారి అంత ఎత్తు నుండి జలపాతంతో పాటు కిందికి పడిపోవడం...

అన్ని దృశ్యాలు అతడి కళ్లముందు మెదిలాయి.

అదృష్టవశాత్తూ బతికిపోయాడు కానీ ఏ బండ రాయి మీద పడో చనిపోతే అనాధను కాబట్టి నలుగురైదుగురు స్నేహితులు తప్ప ఏడ్చేవాళ్లెవరూ ఉండరులే అనుకున్నాడు.

వెంటనే అతనికి సాన్వి గుర్తుకొచ్చింది.

'ఆఫ్రికానుండి నాకేం తీసుకొస్తావ్?' అని చిలిపిగా ఆమె అడిగినప్పుడు 'మొట్టమొదటి మానవుడి చిట్టచివరి పన్ను' అన్న తన జోక్‌కి 'అలాంటివేం వద్దులే కానీ, క్షేమంగా, ఆనందంగా తిరిగిరా,' అని ప్రేమగా ఈ యాత్రకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మెరిసే కళ్ల పిల్ల సాన్వి తన ప్రియురాలు.

యూనివర్శిటీలో తన కొలీగ్, భాషాశాస్త్రం బోధిస్తుంది.

అదోక రకమైన మాధుర్యపు జీరగొంతుతో ఆమె మాట్లాడుతున్నపుడు జ్యోతుల్లా కళ్లు వెలిగే ఆమె కోసమైనా బతకాలి అనుకుంటూ ఈదసాగాడు.

చాలా వెడల్పాటి ప్రవాహం అది. అరగంట ఈదిన తర్వాత తాను ఒక ప్రమాదం నుండి తప్పించు కొని మరో ప్రమాదానికి చేరువయ్యాడు అన్న విషయం అర్థమైంది అతనికి.

దూరంనుండి తెలియలేదు కానీ దగ్గరవుతున్న కొద్దీ తెలిసింది తాను ఇటు నుండి అటువైపుకి ఈదుతున్న ప్రవాహానికీ, తనకి నీటి అంచు అవతల దూరంగా కనిపిస్తోన్న అడవి నుండి ఇటువైపుకి కనిపిస్తున్న ప్రవాహానికీ మధ్యలో కనిపించని పెద్ద అగాధం ఉందని.

ఈ నీళ్లూ ఆ నీళ్లూ పెద్ద శబ్దంతో ఆ అగాధంలో పడుతున్నాయని దాన్ని సమీపిస్తేకానీ వినిపించలేదు.

ప్రమాదాన్ని పసిగట్టిన అతడు ముందుకు ఈదడం ఆపి వెనక్కి తిరిగి ఈదబోయే ప్రయత్నం చేశాడు కానీ అప్పటికే ఆలస్యం అయిపోయింది. లోతైన అగాధంలోకి దూకుతోన్న నీటి ప్రవాహం అతన్ని బలంగా తనవైపు లాక్కుంది.

అతడు తన శక్తినంతా ఉపయోగించాడుకానీ ప్రయోజనం లేకపోయింది. ఆ ప్రవాహపు బలానికి తలవంచక తప్పలేదు.

చివరి ప్రయత్నంగా ఏదైనా బండరాయి (ఏ రాయి అయితే ఇంతకు ముందు జలపాతం నుండి తాను కిందికి పడుతున్నపుడు తనకి తగలకూడదని కోరుకున్నాడో... అలాంటి రాయి) ఆసరాగా దొరుకు తుందేమో దాన్ని పట్టుకొని నిలిచిపోయే ప్రయత్నం చేద్దాం అనుకున్నాడు కానీ అలాంటిదేం కనిపించ లేదు.

మృత్యుదేవత అక్కడ కనికరించినా ఇక్కడ వదిలిపెట్టలేదు అనుకుంటుండగా అతన్ని ఆ అగాధం తనలోకి లాక్కుంది.

నీళ్ల మధ్యలోంచి కిందికి జారుతూ ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. శ్వాస ఆడలేదు. తలకిందులుగా రెండు మూడు పల్టీలు కొట్టాడు. ఆ అగాధం ఎంత లోతుందో తెలియదు. నీటి ఉధృతినిబట్టి చాలా లోతైన అగాధం అని గ్రహించాడు.

కింద పడేలోపే చనిపోతానేమో అనుకున్నాడు. డెడ్‌బాడీ మనుష్యులకు మాత్రమే కాదు దేవుడి క్కూడా దొరకదేమో అనుకున్నాడు. అంత భయం కరమైన అనుభవం కలిగింది అతడికి.

అయితే ఈసారి కూడా అతన్ని అదృష్టమే వరించింది. పడడం పడడం మళ్లీ నీళ్లలోనే పడ్డాడు. నీళ్ల అడుగుభాగాన మొనదేలిన రాళ్లు ఉన్నాయి కానీ వాటి మధ్యలో పడ్డాడు.

ఈసారి బతికాను జీవుడా అనుకొని శక్తినంతా కూడదీసుకొని నీటి ఉపరితలానికి చేరుకున్నాడు. కళ్లు బైర్లు కమ్మాయి.

చాలాసేపటిదాకా పైన ఆకాశం, చుట్టూనీళ్లు తప్ప ఇంకేమీ కనిపించలేదు.

కొంచెం స్థిమితపడ్డాక కాస్త దూరంలో పెద్ద బండరాయి కనిపించింది. ఈదుకుంటూ దాన్ని చేరుకొని కూర్చొని కాసేపు సేదతీరాడు. తర్వాత లేచి నిలబడి చుట్టూ పరిశీలించాడు. వెనుక కొంచెం దూరంలో వేల అడుగుల ఎత్తు నుండి రెండుగా దూకుతున్న జలపాత ప్రవాహాలు మధ్యలోనే ఒకటిగా కలిసిపోయి మరింత ఉధృతంగా కింద నీటి అగాధాన్ని చేరుతున్నాయి.

అంత ఎత్తు నుండి రెండుసార్లు నీళ్లలో పడి బతికి బట్టకట్టడం అద్భుతమే అనుకున్నాడు.

తనకు ఈ భూమ్మీద ఇంకా గోధుమలు చెల్ల లేదని అనిపించింది అతనికి.

చుట్టూ చూశాడు. దూరంగా మసక మసగ్గా పర్వతాలు కనిపిస్తున్నాయి. వాటి కాళ్లకింద ఎక్కడో అడవి ఉండి ఉంటుంది. అది కనిపించడంలేదు.

ఈ రోజంతా ఇక్కడే ఈ బండరాయి మీదే గడపాలి అని నిశ్చయించుకున్నాడు. తనని వెదుక్కుంటూ రెస్క్యూ టీమ్ ఎవరైనా హెలికాప్టర్‌లో వస్తే వాళ్లు గుర్తుపట్టడం సులభం అవుతుందని ఆరోజంతా ఆ రాయిమీద అలాగే నిలబడి ఆకాశం వైపు చూస్తూ గడిపాడు. ఎలాంటి హెలికాప్టర్ రాలేదు. చీకటి పడింది. ఆ రాత్రి అతడు నిద్రపోలేదు. తాను కనిపించడం లేదన్న విషయం టూరిజం వాళ్లు తెలుసుకోవడానికి ఒకటీ రెండు రోజులైనా పడుతుంది... వెయిట్ చేద్దాం అనుకున్నాడు. మరుసటి రోజు ఎదురుచూశాడు. మరోరోజు... ఇంకో రోజు... అలా వారం రోజులు గడిచాక ఇక అతనికి ఆశ అడుగంటింది. కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కళ్లు తుడుచుకొని ఒక్కసారి ఆకాశంవైపుకి చూశాడు.

అతడు గమనించలేదు కానీ అప్పటిదాకా పైన అతనికి కనిపించింది ఆకాశం కాదు. అంత ఎత్తు నుండి దూకుతోన్న జలపాతం వల్ల ఏర్పడ్డ నీటి ఆవిరి. ఒకవేళ తనని వెదుక్కుంటూ హెలికాప్టర్‌లో ఎవరైనా వచ్చినా ఆ నీటి ఆవిరి కింద తను కనిపించే అవకాశంలేదు. జలపాతపు హోరులో హెలికాప్టర్



శబ్దం తనకి వినిపించే అవకాశం కూడా లేదు.

తప్పు చేశాను, ఇంకొంచెం ముందుకి వెళ్లి ఎదురు చూడాల్సింది అనుకున్నాడతను. బాగా నీరసం ఆవహించింది. వారంరోజులుగా నీళ్లు తాగే పొట్ట పోసుకుంటున్నాడు.

ముందు ఈ నీటి ఆవిరి కింది నుండి బయట పడాలి అనుకొని అటూ ఇటూ చూశాడు. పెద్ద కర్రదుంగ ఒకటి ఆ బండరాయి వెనుకవైపు తట్టుకొని ఉండడం కనిపించింది. థాంక్ గాడ్ అనుకుంటూ అతికష్టం మీద ఆ దుంగను బయటికి లాగి దాని మీదికెక్కి కూర్చొని ప్రవాహంతోపాటు ముందుకు సాగాడు.

నీటి ఆవిరిని దాటగానే ఎండ చురుక్కుమంది. వారంరోజుల్నుండి తిండి లేకపోవడం వల్ల శోష వచ్చినట్లయింది. మళ్లీ ఏ అగాధంలోనో పడిపోకముందే ఎవరి కంటయినా పడాలి. లేదా ఒడ్డుకైనా చేరుకోవాలి అనుకుంటుండగా కళ్లు తిరిగినట్లనిపించింది. ఆ

దుంగమీద అలాగే పడుకొని దాన్ని వీలైనంత గట్టిగా పట్టుకొని క్రమంగా స్పృహ కోల్పోయాడు.

రెండ్రోజుల తర్వాత స్పృహ వచ్చింది. అతికష్టం మీద కళ్లు తెరిచి చూశాడు. తనో ఒడ్డుకు కొట్టుకు రాబడ్డాడని అర్థమైంది.

కర్ర దుంగను వాత్సల్యంతో ముద్దుపెట్టుకున్నాడు. నీరసంగా లేచి నిలబడి చుట్టూ చూశాడు. నది నింపాదిగా ప్రవహిస్తూ పోతోంది. దాని అవతలా ఇవతలా దట్టమైన అడవి వ్యాపించి ఉంది. ఆ అగాధం నుండి ఎంత దూరం వచ్చి ఉంటానో అనుకున్నాడు.

ఒళ్లు తూలింది. విపరీతమైన ఆకలి వేసింది. తినడానికి ఏమైనా దొరుకుతాయేమోనని అటూ ఇటూ చూశాడు. కొద్ది దూరంలో పండ్ల చెట్టు కనిపించింది. ఆకలి తీరింది.


కొన్ని రోజులు ఈ ఒడ్డునే ఉండి నదిలో ఎవరైనా పడవమీద వెళ్తే వాళ్ల కంటబడాలని నిర్ణయించుకున్నాడు.

బట్టలు విప్పి పిండుకుంటున్నప్పుడు కాటేజ్ గదిలో సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి వచ్చానని గుర్తుకొచ్చింది. అప్పుడు కానీ తాను చేసిన తప్పు అర్థం కాలేదు అతడికి. అది వాటర్ రెసిస్టెంట్ అండ్ జీపియస్ ఎనేబుల్డ్ ఫోన్. దాన్ని వెంట తెచ్చుకుంటే తనను కనిపెట్టడం సులభమయ్యేది. కనీసం జీపీయస్ ట్రాకింగ్ ఉన్న రిస్ట్‌వాచ్ అయినా చేతికి పెట్టుకోవాల్సింది. దాన్నీ రూంలోనే వదిలి వచ్చేశాడు.

ప్రాణం ఉస్సూరుమంది. బట్టలు పిండుకొని ఆరేసి స్నానం చేసి దిశ మొలతో అలాగే చెట్టునీడలో ఒక బండరాయి మీద కూర్చొని నిరీక్షించాడు.

నదిమీద ఒక్క పడవా కనిపించలేదు. కనీసం చేపలు పట్టేవాళ్లయినా కనిపిస్తారేమోనని చూశాడు. వాళ్లూ కనిపించలేదు.

అలా రెండోరోజు... మూడోరోజు... నాలుగో రోజు... వారం... రెండు వారాలు... నెలరోజులు నిరీక్షించాడు, చెట్లమీద ఉన్న కాయలూ పండ్లూ తింటూ. ఫలితంలేదు. ఈ ప్రవాహం మీద ఇటు వైపుగా ఎవరూ ప్రయాణించరేమో అనుకున్నాడు. లేచి నిల్చున్నాడు. ఇక లోపలికి నడవడం మొదలు పెట్టాలి అని నిశ్చయించుకున్నాడు. ఒక్క మనిషి కనిపించినా తను బయటపడొచ్చు అనిపించింది అతడికి. కానీ తనకు తెలిసిందాన్నిబట్టి మొత్తం ఆఫ్రికాలోనే ఈ అడవులు అమేజాన్ తర్వాత



అత్యంత ప్రమాదకరమైనవి. క్రూరమృగాలు, విష సర్పాలే కాకుండా నరమాంస భక్షకులు కూడా నివసించే ప్రాంతం ఇది.

నీటిగండం నుండయితే బయటపడ్డాను కానీ వీటి గండం నుండి బయటపడడం అంత సులువు కాదు అనుకుంటుండగా దూరంగా ఏదో పక్షి వికృతంగా అరిచిన శబ్దం వినిపించింది. తన మృత్యువు ఈ అడవిలోనే సంచరిస్తోందా అనిపించి వెన్నులో వణుకు కలిగింది అతడికి.

బతికితే బతికాం చస్తే చచ్చాం ప్రయత్నమైతే చేద్దాం అనే మొండి ధైర్యంతో ఒడ్డున కొద్ది దూరం నడిచి ఇక ముందుకు వెళ్లలేకుండా గజిబిజిగా పొదలు అల్లుకున్న చోటు నుండి అడవిలోని మహా వృక్షాల చిక్కని నీడలోకి అడుగుపెట్టి లోపలికి నడవడం మొదలుపెట్టాడు.

ఒక్క మనిషి (నరమాంస భక్షకుడు కాకుండా) కనిపించినా చాలు అనుకుంటూ నడుస్తున్నాడు. మనుషులు నడిచే ఒక్క దారి కనిపించినా చాలు ఆ దారిలో ఎవరో ఒకరు తారసపడకపోరు అనుకుంటూ నడుస్తున్నాడు. దారీ కనిపించలేదు మనిషీ జాడలేదు. చెట్ల కింద తిని చెట్లమీద నిద్రపోతూ అలా నడుస్తూనే ఉన్నాడు.

వారాలూ, నెలలూ గడుస్తున్నాయి. అడవి క్రమక్రమంగా పరిచయం అవుతూ ఉంది.

ఒంటి మీద అండర్‌వేర్, దానిమీద జీన్ ప్యాంటు, బనియన్, దానిమీద టీ షర్టు తప్ప ఇంకేమీ లేవు. ఆ నాలుగు దుస్తుల ఖరీదు పదివేలకు పైనే ఉంటుంది. ఇంటర్నేషనల్ బ్రాండ్ దుస్తులవి.

నడుస్తూనే ఉన్నాడు ఆ ఖరీదైన దుస్తులతో కలిసి.

సంవత్సరం గడిచింది. నరమానవుడి జాడే కాదు నరమాంసభక్షకుడి జాడ కూడా కనిపించలేదు.

అసలు ఈ అడవిలో మనుష్యులెవరైనా జీవిస్తున్నారా అన్న అనుమానం కలిగింది అతడికి. తనని వెదుక్కుంటూ టూరిజం డిపార్ట్‌మెంట్ వాళ్లే కాకుండా రాయబార కార్యాలయం తరఫు నుంచయినా ఎవరైనా వచ్చుంటారా అనుకుంటూ ఆకాశంలోకి చూశాడు.

జల్లెడకు ఉండే చిల్లుల్లాంటి చిన్న చిన్న సందుల్లోంచి ఆకాశం కనిపిస్తోంది. అంతగా మహా వృక్షాల ఆకులతో దట్టంగా కమ్ముకొని ఉంది ఆ అడవి. అయినా తన పిచ్చిగానీ ఇన్ని రోజుల తర్వాత తనని వెదుక్కుంటూ ఇంకెవరు వస్తారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు కూడా వెదికే ఉంటారు. ఎవరికీ కనిపించని ప్రదేశంలో చిక్కుకుపోయాను అనుకొని నిట్టూర్చాడు. అందరూ తను చనిపోయాననే భావించి ఉంటారు. సాన్వి గుర్తుకొచ్చిందతనికి. కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి.

అలా మరో సంవత్సరం గడిచిపోయింది. గడ్డం బాగా పెరిగిపోయింది పొడుగ్గా. గోళ్లు పెరుగు తున్నప్పుడల్లా పళ్లతో తొలగించుకుంటున్నాడు.

ఇంకో సంవత్సరం గిర్రున తిరిగింది. కొండలు ఎక్కుతున్నాడు. దిగుతున్నాడు. వాగులు దాటు తున్నాడు. వంకల్లో కొనసాగుతున్నాడు.

మరో సంవత్సరం గడిచింది. నరమానవుడి జాడలేదు. ఇంకో సంవత్సరం దొర్లింది. నరమానవుడి జాడ ఊహూ... మరో సంవత్సరం వెళ్లిపోయింది. ఫలితం లేదు. ఇంకో సంవత్సరం... మరో సంవత్సరం...

చూస్తూ చూస్తూనే నలభైరెండు సంవత్సరాలు మీద పడ్డాయి. కంట్లో మాత్రం నరమానవుడు పడలేదు.

ఈ అడవిలో మానవజాతి అంతరించి పోయిందా అన్న అనుమానం కలిగింది అతడికి. నిరుత్సాహం ఆవరించింది.

ఉన్నచోటే కూలబడి రెండు చేతుల్తో ముఖాన్ని కప్పుకొని భోరుమన్నాడు.

'నువ్వు పరిగెత్తకపోయినా ఫరవాలేదు. నడవక పోయినా ఫరవాలేదు. కనీసం కదులు' అని ఎప్పుడో చదివిన కొటేషన్ గుర్తుకొచ్చింది.

లేచి నిల్చున్నాడు. నడవడమే గమ్యం అని నిశ్చయించుకున్నాడు. ప్రయత్నం విరమించి చని పోవడంకన్నా ప్రయత్నం చేస్తూ చనిపోయినా ఫరవాలేదు అనుకుంటూ ముందుకి కదిలాడు.

అడవి మీద నుండి మరికొన్ని సంవత్సరాలు అలా దొర్లుకుంటూ వెళ్లిపోయాయి.

ఇన్నేళ్లలో సింహాల్ని, పులుల్నీ, ఎలుగుబంట్లనీ తప్పించుకున్నాడు. పాముల్ని పసిగట్టాడు. తేళ్లనూ తేనెటీగల్నీ దాటాడు. కానీ మనిషి జాడను మాత్రం పొందలేకపోయాడు. యాభై ఏళ్లు వచ్చేశాయి.

టీ షర్టు ఎప్పుడో చినిగిపోయి వెనక్కి వెళ్లిపోయింది. బనీన్ అంతకుముందే ఆవిరైపో యింది. ఖరీదైన జీన్‌ఫ్యాంటు సగానికి చివికి పోయింది.

ఒంటిమీదున్న ఒక్కొక్క గుడ్డ తొలిగిపోతుంటే అడవి అతన్ని మరింత దగ్గరకి పొదుముకోసాగింది.

మరో అయిదేళ్లు గడిచాయి.

ఒంటిమీద జీన్‌ఫ్యాంటు అవశేషం కూడా ఎక్కడో అదృశ్యమైపోయింది. మొలతాడు ఎప్పుడో మాయమైపోయింది. కటిభాగం చుట్టూ ఆకులు కట్టుకున్నాడు.

అలా పూర్తిగా నగ్నంగా మిగిలిపోయిన అతన్ని అడవి మరింత దగ్గరగా హత్తుకుంది.

ఆ క్షణం నుండీ అతడికి అడవిలోని ప్రతి కదలికకీ, ప్రతి శబ్దానికీ అర్థం తెలియడం మొదలైంది. ప్రతి శబ్దానికీ ఒక కథ ఉంటుందని గ్రహించాడు.

మధ్యాహ్నం చెట్టుకింద నీడలో చీమ చిటుక్కు మన్న శబ్దానికీ ఆరోజు అర్ధరాత్రి ఆ చెట్లమీద పడ బోయే వానచినుకులకీ గల సంబంధం అతడికి తెలిసిపోయేది.

జంతువులు మాట్లాడే బాషే కాదు, చెట్లు మాట్లాడుకునే మాటలు కూడా అర్థమయ్యేవి.

ఆ తర్వాత అతడి ప్రయాణం ఇతర మనిషి జాడకోసం కాకుండా ఆ అడవిలోని చెట్లమీద, నేలమీద, కాయల మీద, పువ్వుల మీద, నీళ్ల మీద, కొండల మీదా పడే తన నీడ కోసమే అన్నట్టు కొన సాగింది.

పంచభూతాలు చేసే నాట్యాన్ని అతడు ఆ అడవిలో తన నగ్నదేహంతో పారవశ్యంతో అనుభూతి చెందసాగాడు.

క్రమంగా అతడు ఆ అడవిలో ఒక భాగమై పోయాడు. అరవై ఏళ్లకు సమీపించిది వయసు.

ఇన్ని సంవత్సరాలు ఒక్క ఇతర మనిషికి కని పించకుండా ఉండడంలోని మిస్టరీని తల్చుకొని నవ్వుకొన్నాడు.

బాగా పొడుగ్గా పెరిగిపోయిన గెడ్డంతో, జడలు కట్టిపోయిన తలవెంట్రుకల్తో రాటుదేలిపోయిన దేహంతో ఆదికాలపు మానవుడి ఆకారంతో అలా సంచరిస్తూ సంచరిస్తూ ఒక రాత్రి ఓ చెట్టు కింద నిద్రపోతున్న అతన్ని తీవ్ర జ్వరం కమ్ముకుంది.

ఆ అడవిలో అడుగుపెట్టాక ఇన్నాళ్లకు వచ్చిన మొదటి జ్వరం. రావడం రావడమే తీవ్రంగా వచ్చింది. లేచి వెళ్లి చెట్లనడిగి ఏ ఆకు పసరో నోట్లో పోసు కునేంత ఓపిక కూడా లేనంత జ్వరం.

చేతికందిన ఆకుల్ని కప్పుకొని పడుకొని రాత్రంతా మూలుగుతూ మూలుగుతూ తెల్లవారేసరికి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.

కళ్లు తెరిచి చూసేసరికి సూర్యాస్తమయం అవుతున్న ఛాయలు కనిపించాయి ఆకాశంలో.

తననెవరో ఎక్కడికో మోసుకుపోతున్నట్లు అనిపించి అటూ ఇటూ చూశాడు.

ఇద్దరు ఆటవిక జాతి మనుష్యులు వెదురు బొంగుల్తో చేసిన స్ట్రెచర్‌లాంటి దానిమీద తనను పడుకోబెట్టి ఏదో కొండమీదకు తీసుకెళ్తున్నారు. ముందొకరు వెనుకొకరు పట్టుకొని నడుస్తున్నారు.

తను కళ్లు తెరిచానన్న విషయాన్ని వాళ్లు గమనించలేదు. అలా పడుకొనే వాళ్లిద్దరి వైపు చూశాడు అతను. నల్లగా ధృడంగా, ఎత్తుగా ఉన్నారు వాళ్లు. పైనా కిందా సగం సగం దుస్తుల్లాంటివి ధరించి ఉన్నారు. నరమాంస భక్షకులు మాత్రం కాదు.

లేవడానికి ప్రయత్నించాడు. బాగా నీరసంగా ఉండడం వల్ల లేవలేకపోయాడు.

తాను కళ్లు తెరిచానని, కదులుతున్నానని గమనించకుండా వెదురు బొంగుల అంచుల్ని పట్టుకొని రాళ్లూరప్పల్తో ఉన్న దారిలో అలా కొండ ఎక్కుతూనే ఉన్నారు వాళ్లు మాట్లాడుకుంటూ...

వాళ్లేం మాట్లాడుకుంటున్నారో విందామని అతను కళ్లు మూసుకొని కదలకుండా అలాగే పడుకొని ఉండిపోయాడు.

వాళ్లు మాట్లాడే భాష అత్యంత పురాతనమైన ఆఫ్రికన్ భాష అని అతడికి అర్థమైంది.

చిన్న చిన్న శబ్దాలకి కూడా అర్థం గ్రహించగలిగే స్థితికి చేరుకున్న అతడికి వాళ్ల భాషను అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాలేదు.

ముందు నడుస్తున్న వ్యక్తి ఇలా అంటున్నాడు.

''మనం పోసిన ఆకు పసరుకి ఇతని జ్వరం తగ్గింది. కానీ బాగా నీరసంగా ఉన్నాడు. మన గూడేనికి వెళ్లగానే ముందు శుభ్రంగా స్నానం చేయించి వెంటనే మంచి భోజనం పెట్టాలి.''


అతని మాటలు పూర్తికాక ముందే వెనుక నడుస్తున్న వ్యక్తి, ''స్నానానికీ భోజనానికీ మధ్యలో నువ్వొకటి మరిచిపోయావు.''

''అవున్లే... ఆ అలవాటు మనకూ ఈ మధ్యేగా అయింది. స్నానం తర్వాత ఇతడికి దు...స్తు...లు... తొడగాలి,'' అన్నాడు.

ఉలిక్కిపడ్డాడు అతను అలా పడుకొని ఉండే. అతన్ని పట్టించుకోకుండా ఎదురుగా కొండపైకి ఉన్న దారివైపు చూస్తూ వాళ్లిద్దరూ అలా మాట్లాడుకుంటూ ముందుకి కదులుతూనే ఉన్నారు.

రెండవవాడు చెప్పడం పూర్తిచేశాక మొదటివాడు ఇలా అన్నాడు.

''అవును. నువ్వు చెప్పింది నిజమే. ఈ అనాగరికుడికి స్నానం అయ్యాక బట్టలు తొడగాలి. మనమే క్రమంగా ఇతనికి నాగరికత అలవాటు చేయాలి.''




YOUR DAY ... YOUR VISION

Razberry's

*Making Moments Memorable*

Weddings • Sweet 16

Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12

Flemington, NJ, 08825

908-782-2379 • 908-399-9459

www.razberrys.net

కవిత

# ఈ రాత్రి

నిషిగంధ

మబ్బు తునకల ఆఖరిచారికను
అదృశ్యం చేస్తూ చీకటి పడుతుంది...
ఆకాశమల్లెలు ఒక్కొక్కటిగా విరబూస్తాయి
నాలుగు మాటలు చెప్పుకోడానికో
లేక తప్పిపోయిన కలల్ని వెతుక్కోడానికో!

కేరింతల సీతాకోకచిలుకల కలవరింతల్ని
గాజుల చేతుల కింద పొదివిపట్టేసి
నిశ్శబ్దాన్ని మృదువుగా పరిచేయాలి...

జ్ఞాపకాల శకలాలనీ ... సుదూర స్వప్నాలనీ
పగటి పాట్లనీ
వాటంతట వాటికి వదిలేసి
ఈ రాత్రి జీవించాలని ఉంది!

నాలోకి నేను కాకుండా
నా నుంచి నేను దూరంగా...
నిశ్చల భయాల నిర్వికారాన్ని
ముక్కలుగా వేరుచేసి విసిరేస్తూ
తేలికైపోవాలి!

పగలంతా ఒద్దికగా కూర్చున్న ముగ్గు
ఉండుండి వీచే గాలికి
వళ్లు విరుచుకుంటుంటే...
వాకిలి పొడవునా రాలిన పారిజాతాలతో
కాసేపు అక్షరాభ్యాసం చేసుకోవాలి!

మనస్తాపాల మసకతెరలని తప్పించి
అతన్ని ఐదునిముషాలన్నా
చుంబించాలి...
ఈ నింపాది రాత్రిని పరిచయం చేయాలి!

వీచే నింగి కింద
గాలిని కోస్తున్న గడ్డిపువ్వులు...
అరచేతినంటిన ఆత్మీయపు స్పర్శ...
ఇదిగో... ఇప్పుడే కొండెక్కిన దీపం
                    వదిలిన వెచ్చదనం...
ఈ రాత్రికో భరోసా దొరికినట్లే!

గుప్పెడు వెలుగు ముఖాన్ని తట్టి లేపేలోగా
ఇక ఈ రాత్రిని పూర్తిగా జీవించాలి!!



విజయవాడలో పుట్టి పెరిగిన నిషిగంధ ఐటి ప్రొఫెషనల్. పుస్తకాలూ, పాటలూ, సినిమాలూ... అతి దగ్గరి స్నేహితులతో బోల్డంతసేపు మాట్లాడుకోవడం ఇష్టమైన వ్యాపకాలు. మానసవీణ అనే బ్లాగుని నిర్వహిస్తున్నారు.
నిషిగంధ బ్లాగు అడ్రెస్- ***http://nishigandha-poetry.blogspot.com/***



❖ ఎమ్బీయస్ ప్రసాద్

# నటుడు, కథకుడు, దర్శకుడు
# బాలయ్య

**నటుడు, కథకుడు, నిర్మాత, దర్శకుడు బాలయ్య ఏప్రిల్ 9న చనిపోయారు. మన్నవ బాలయ్య గారి గురించి చెప్పదగిన విశేషాలు చాలానే ఉన్నాయి. బాలయ్య అనగానే యీ తరం వాళ్లకు 'మల్లీశ్వరి'లో కత్రినా తాత, 'అన్నమయ్య'లో అన్నమయ్య తండ్రి, 'శ్రీరామరాజ్యం'లో వశిష్టుడు... ఇలాటివి గుర్తుకు వచ్చి ఏదో కారెక్టరు యాక్టరులే అనుకోవచ్చు. కానీ ఆయన హీరోగా వేసిన సినిమాలు కూడా ఉన్నాయి.**

బాలయ్య నిర్మించిన తొలి సినిమా కె. విశ్వనాథ్ దర్శకత్వంలో చెల్లెలి కాపురం (1971). రెండవ సినిమా నేరము-శిక్ష (1973). ఇది బాలయ్య కథ రాసి, విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించిన రెండో సినిమా. చాలా బాగా హిట్ అయి, తమిళ సినీ పెద్దలను ఆకర్షించింది. ఎమ్జీఆర్, లత నాయికా నాయకులుగా తమిళంలో నీతిక్కు తలైవణంగు పేరుతో వచ్చిన ఈ సినిమా హిట్ అయింది. తెలుగులో బాలయ్య వేసిన పాత్రను తమిళంలో కూడా వేశారు.

బాలయ్య ఇంటర్ మద్రాసు లయోలా కాలేజీలోనూ, ఇంజనీరింగు మద్రాసు గిండీ కాలేజీలోనూ చదివారు. ఆనాటి హీరోల్లో అత్యధిక విద్యావంతుడు బాలయ్య. తక్కినవాళ్లవి మామూలు డిగ్రీలే. ప్రభాకర రెడ్డి ఎంబిబిఎస్ డాక్టరే కానీ హీరో కాదు. చివరకు మిగిలేది (1960) సినిమాలో యీ విద్యాధికులిద్దరూ నటించారు. సావిత్రి పక్కన యిద్దరు హీరోల్లో ఒకరిగా బాలయ్య వేశారు. బెంగాలీ మూలచిత్రాన్ని ఖామోషీ (1970)గా హిందీలో రీమేక్ చేసినప్పుడు యీ పాత్రను రాజేశ్‌ఖన్నా వేశారు. హిందీలో ధర్మేంద్ర వేసిన అతిథి పాత్రలాటి హీరో వేషాన్ని కాంతారావు వేశారు. ప్రభాకర రెడ్డిది డాక్టరు వేషం. సినిమా ఆడలేదు కానీ, సావిత్రి అభినయానికి మంచి పేరు వచ్చింది. సావిత్రి పక్కన నిలదొక్కుకున్నందుకు బాలయ్యకూ పేరు వచ్చింది. ఆవిడనే కాదు, ఎవరి పక్కన వేసినా బాలయ్య ఎప్పుడూ తేలిపోలేదు. పాండవ వనవాసం (1965)లో ఎన్టీయార్ భీముడిగా వేసినప్పుడు బాలయ్య అర్జునుడిగా దీటుగా వేశారు. శ్రీకృష్ణ పాండవీయం (1966)లో ఎన్టీయార్ కృష్ణ, దుర్యోధన పాత్రలు వేస్తే బాలయ్య ధర్మరాజు పాత్రలో రాణించారు.

బాలయ్యకు మంచి పేరు తెచ్చిపెట్టిన మొనగాళ్లకు మొనగాడు (1966)లో ప్రకాశ్ పాత్ర గురించి చెప్పి తీరాలి. షేక్ ముఖ్తార్ నటించి, నిర్మించిన ఉస్తాదోంకా ఉస్తాద్ (1963) సినిమా మంచి హిట్. సేలంలోని మోడర్న్ థియేటర్స్‌వాళ్లు ఆ సినిమా హక్కులు కొని, తమిళంలో వల్లవనుక్కు వల్లవన్ (1965)గా తీశారు. హిందీ సినిమాలో షేక్ ముఖ్తార్ గూండాగా కనబడే ఇన్‌స్పెక్టర్ వేషం వేస్తే, సౌజన్య మూర్తిగా కనబడే విలన్ వేషం అశోక్‌కుమార్ వేశారు. తమిళానికి వచ్చేసరికి గూండా పాత్ర మనోహర్ వేయగా, విలన్ వేషం జెమినీ గణేశన్ వేశారు. రెండిటిలోనూ విలన్ వేషధారులు స్టార్లు. తెలుగుకి వచ్చేసరికి గూండా కత్తుల రత్తయ్య పాత్రను ఎస్వీ రంగారావు





వేస్తున్నారు. విలన్ పాత్రకు నిర్మాత బాలయ్యను ఎంపిక చేసుకున్నారు. కానీ డిస్ట్రిబ్యూటర్లయిన నవయుగ ఫిలిమ్స్ వాళ్లు 'రంగారావు ఎదుట బాలయ్య తేలిపోతాడు, మార్చండి,' అని పట్టు బట్టారు. నిర్మాత వినలేదు. పదిరోజులు షూట్ చేసి, నవయుగ వాళ్లకు చూపించారు. వాళ్లు ఒప్పుకున్నారు. సినిమా రిలీజయ్యాక అది ఒక సెన్సేషన్ అయింది. స్టయిలిష్ నడక, సిగరెట్టు కాల్చడం, మంద్రస్వరంతో మాట్లాడడం, పాలిష్డ్ విలనీ అంటే ఇదికదా అని పించారు బాలయ్య. సినిమా వంద రోజులు ఆడింది. అల్లూరి సీతారామరాజు (1974)లో అగ్గిరాజు పాత్రలో రౌద్రమూర్తిగా ఎక్కడా హిస్ట్రియానిక్స్ చూపించ కుండా, తూకంగా నటించారు.

ఇంజనీరింగు పూర్తయ్యాక సెంట్రల్ పాలి టెక్నిక్‌లో మెకానికల్ ఇంజనీరింగు విభాగంలో అసిస్టెంటు లెక్చరర్‌గా కొన్ని నెలలు పనిచేశారు. ఆ తర్వాత కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్‌కు బదిలీ చేస్తే అక్కడ మూడేళ్లు పనిచేశారు. అక్కడుండగానే 1955లో పెళ్లయింది. భార్య కమలాదేవి బిఎస్సీ చదివారు. పాఠాలు చెప్పడం కాదు, ప్రాక్టికల్ లైన్‌లో ఉండాలనుకుని, 1956లో ఆ ఉద్యోగం మానేసి, మద్రాసు దగ్గర తిరువొత్తియూరులోని కెసిపి కంపెనీలో అసిస్టెంటు ఇంజనీరుగా చేరారు. ఈలోగా తాపీ చాణక్య సారథీ ఫిలిమ్స్ వారి కోసం ఎత్తుకు పైయెత్తు (1958) సినిమాలో హీరోగా కొత్తవాళ్లను పరిచయం చేద్దామనుకుని 1957లో బాలయ్యను వెతుక్కుంటూ వచ్చి ఆఫర్ యిచ్చారు. షావుకారు జానకి బాలయ్యకు హీరోయిన్. తర్వాత అనేక సినిమాల్లో బాలయ్య సరసన జానకి సోదరి కృష్ణకుమారి హీరోయిన్‌గా నటించారు. బాలయ్య తొలి సినిమా సుమారుగా ఆడింది. ఆ తర్వాత అదే కంపెనీకై *భాగ్యదేవత* (1959), *కుంకుమరేఖ* (1960) (*ఏక్ హీ రస్తా* రీమేక్) వేశారు. వాటిలో జగ్గయ్య హీరో.

బాలయ్య అన్ని రకాల సినిమాల్లోనూ వేషాలు వేశారు. పౌరాణిక సినిమాలైన *కురుక్షేత్రం, భక్త కన్నప్ప, బభ్రువాహన*, చారిత్రాత్మక చిత్రాలైన *బొబ్బిలి యుద్ధం, పల్నాటియుద్ధం, తాండ్ర పాపారాయుడు, భక్త పోతన, శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువు కథ*, జానపద చిత్రాలైన *లక్ష్మీకటాక్షం, వీరపూజ, ప్రచండ భైరవి, సింహాసనం*... చెప్పుకోదగ్గవి. సాంఘిక చిత్రా లైతే *తల్లీబిడ్డలు, వివాహబంధం, మంచిమనిషి* వగైరా ఉన్నాయి. ఏ పాత్ర వేసినా హుందాగా వేయడంతో, హీరోగా ప్రజలను ఉర్రూతలూగించే శక్తి లేకుండా పోయింది. పైగా ఆయన హీరోగా వేసిన సినిమాలు అంతంతమాత్రంగానే ఆడాయి. హీరోగా '..అల్సో ర్యాన్' అనే పొజిషన్‌లోనే వుండిపోవడం గమనించి ఆయన తన 40వ ఏట చిత్రనిర్మాణం వైపు దృష్టి సారించి నవయుగ ఫిలింస్ అధినేతల్లో ఒకరైన పి. చంద్రశేఖర రావుగారిని అప్రోచ్ అయ్యారు.

ఆయన నేను దన్నుగా ఉంటానని అభయ మిచ్చి, కథ వెతుక్కో అన్నారు. బాలయ్య సినీరంగా నికి వచ్చిన కొత్తల్లో 'తుఫాన్' అనే పక్ష పత్రిక వచ్చేది. ఒకరోజు దాని ఎడిటరు బాలయ్యను కలిసి రాబోయే ప్రత్యేక సంచికకు ఏదైనా రాసివ్వమని పట్టుబట్టారు.



'నాకు అనుభవం లేదు, నేను ఇంటర్ చదివేటప్పుడు ఒక సంఘటన గురించి విన్నాను. చెప్తాను. విని బాగుందంటే దాన్ని రాసుకోండి,' అన్నారు బాలయ్య. ఎడిటరుకి కథ నచ్చింది. కాస్త ముందూవెనకా కథ కలిపి సీరియల్‌గా రాయండి అన్నాడు. బాలయ్య భార్యకు సాహిత్యంలో ప్రవేశం ఉంది. ఇద్దరూ కలిసి ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ తయారుచేశారు. పేరు తెలుపు-నలుపు. ఈ సీరియల్ 12 విడతల్లో వచ్చి ప్రశంసలు పొందింది.

సినిమాకు కథ అనగానే బాలయ్యకు యిది గుర్తుకు వచ్చింది. చంద్రశేఖరరావుగారికి కూడా నచ్చి, గొల్లపూడి మారుతీరావుగారి చేత డైలాగులు రాయించారు. కె విశ్వనాథ్‌గారికీ కథ నచ్చి డైరక్షన్ చేస్తానన్నారు. అమృతా ఫిలిమ్స్ అనే పేరుతో కంపెనీ ప్రారంభించి, 'బాహ్యసౌందర్యం కంటె ఆత్మ సౌందర్యం గొప్పది' అనే థీమ్‌తో శోభన్‌బాబు, వాణిశ్రీ, నాగభూషణంలతో *చెల్లెలి కాపురం* (1971) సినిమా తీశారు. సినిమా సూపర్ హిట్. ఆ ఏడాది ఉత్తమచిత్రంగా బంగారు నంది అవార్డు గెలుచుకుంది. ఆ తర్వాత *నేరము-శిక్ష* సినిమా. దీనిలో బాలయ్య వేషం కూడా వేశారు. ఆ తర్వాత *మైనరు బాబు*. ఈ రెండూ కూడా హిట్.

అమృతా ఫిలింస్ మూడో చిత్రంగా *అన్నదమ్ముల కథ* (1975) బాలయ్య, చంద్రమోహన్, ప్రభలతో తీశారు. నాల్గో సినిమా కృష్ణ, జయప్రదలతో *ఈనాటి బంధం ఏనాటిదో* (1977). దీని హిందీ వెర్షన్‌ను దాసరి రజనీకాంత్ హీరోగా *వఫాదార్* పేర తీశారు. ఐదోది బాలయ్య, మురళీమోహన్, లతలతో *ప్రేమ-పగ* (1978).

ఆరోది ఆయన సినిమాలన్నిటిలో పెద్ద హిట్ - కృష్ణ, శ్రీదేవిలతో *చుట్టాలున్నారు జాగ్రత్త* (1980). దీన్ని ఏవిఎం వారు తమిళంలో రజనీకాంత్‌తో *పోకిరీ రాజా* (1982)గా, పద్మాలయ వాళ్లు హిందీలో జితేంద్ర, శ్రీదేవిలతో *మవాలి* (1983)గా తీశారు. కన్నడ వెర్షన్ కూడా వచ్చింది. ఏడోది చిరంజీవి, సుధాకర్, కవితలతో *ఊరికిచ్చిన మాట* (1981). దీనికి



మూడో ఉత్తమచిత్రంగా, ద్వితీయ ఉత్తమకథగా నంది అవార్డులు వచ్చాయి. దీని తమిళ వెర్షన్ శివాజీ గణేశన్, కెఆర్ విజయ నటించిన *ఊరుమ్ ఉరవుమ్*. ఎనిమిదోది కృష్ణంరాజు, జయప్రదలతో *నిజం చెప్తే నేరమా?* (1983) దీనిలో బాలయ్య వేశారు. తొమ్మిదోది కృష్ణ, జయప్రదలతో *కిరాయి అల్లుడు* (1983), దీని తమిళ వెర్షన్ ఏవిఎం వారి కార్తీక్, రాధలతో *నల్ల తంబి* (1985). పదో సినిమా తన కొడుకు తులసీరామ్, రాధలతో *పసుపుతాడు* (1986). అది ఆడలేదు.

బాలయ్య *ఊరికిచ్చిన మాట* నుంచి తన నాలుగు సినిమాలకు తనే దర్శకత్వం వహించారు. బయటి వాళ్ల సినిమాలకు దర్శకత్వం వహించినవి. కృష్ణ, మాలశ్రీలతో *పోలీసు అల్లుడు* (1994), తులసీరామ్, అశ్వినిలతో *అల్లరి పాండవులు* (1987), కృష్ణ, జయప్రద, రాధలతో *మహామనిషి* (1985). ఆ తర్వాత చిత్రనిర్మాణ రీతులు మారడంతో అడ్జస్ట్ కాలేక బాలయ్య సినిమాలు తీయడం మానుకున్నారు. 1991లో హైదరాబాదుకి మకాం మార్చారు. తర్వాత కొన్ని సినిమాల్లో చిన్నచిన్న వేషాలే వేశారు. మొత్తం మీద 300 సినిమాల దాకా ఉన్నాయి. ఆ తర్వాత టీవీ సీరియల్స్‌పై దృష్టి మరలించి నిర్మాత, దర్శకుడు, నటుడిగా ఉన్నారు. 2010లో రఘుపతి వెంకయ్య అవార్డు పొందారు.

హుందాతనానికి మారుపేరైన బహుముఖ ప్రజ్ఞాశాలి బాలయ్యగారి ఆత్మశాంతికై ప్రార్థిస్తున్నాను.

*గ్రేట్ ఆంధ్ర సౌజన్యంతో*



శ్రీ అట్లూరి & జలపతి

# బాలీవుడ్ కబ్జా!

ఒకప్పుడు తమిళ సినిమా పరిశ్రమ భారతదేశంలో రెండో స్థానంలో ఉండేది. ఐదేళ్ల క్రితం ఆ స్థానాన్ని మన తెలుగు చిత్రసీమ ఆక్రమించింది. కరోనా అనంతర పరిస్థితుల్లో తెలుగు చిత్రసీమ ఆధిపత్యం మొదలైంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇప్పుడు బాలీవుడ్‌కి ప్రత్యామ్నాయ పరిశ్రమగా ఎదుగుతోంది మన చిత్రసీమ.

తెలుగు సినిమాలతో పాటు కన్నడ సినిమా కూడా ఎదగడం మొదలుపెట్టింది. *పుష్ప, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్2*... చిత్రాలతో బాలీవుడ్ హీరోల స్థాయి తగ్గింది అనడంలో సందేహం లేదు. *రోబో* నుంచి దక్షిణాది చిత్రాలు పాన్ ఇండియా లెవల్లో సంచలనాలు నమోదు చెయ్యడం మొదలు అయింది. అయితే, దేశం మొత్తం నివ్వెరపోయింది మాత్రం *బాహుబలి, బాహుబలి2* చిత్రాలతోనే. దర్శకుడు రాజమౌళి ఈ ట్రెండ్‌కి శ్రీకారం చుట్టిన మొనగాడు.



అయితే, కరోనా అనంతర కాలంలో బాలీవుడ్ చిత్రసీమ కుదేలు అయిపోయింది. ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అలాంటి టైమ్‌లో ఎటువంటి అంచనాలు లేని, పెద్దగా ప్రచారం లేని అల్లు అర్జున్ - సుకుమార్ కలయికలో రూపొందిన పుష్ప విడుదలై సంచలనం సృష్టించింది. పుష్ప హిందీ మార్కెట్‌లో ఏకంగా 100 కోట్ల వసూళ్లు అందుకొంది. కరోనా తర్వాతి కాలంలో పాన్ ఇండియా చిత్రాలకు ఊపు తెచ్చింది మాత్రం అల్లు అర్జున్, సుకుమార్‌లే.

గత డిసెంబర్‌లో పుష్ప థియేటర్లలోకి వచ్చింది. ఈ ఏడాది సంక్రాంతి వరకు దాని హవా కొనసాగింది బాలీవుడ్‌లో. ఆ సమయంలో బాలీవుడ్‌కి చెందిన పలు చిత్రాలు వాయిదాబాట పడ్డాయి. బాలీవుడ్ నిర్మాతలు సాహసం చేసి థియేటర్లలోకి సినిమాలు రిలీజ్ చేసింది ఫిబ్రవరి నుంచి. రాజ్‌కుమార్ రావు హీరోగా రూపొందిన *బదాయి ధో* సినిమా ఫిబ్రవరి 11న విడుదలైతే కేవలం 18 కోట్ల రూపాయల వసూళ్లు వచ్చాయి. అయితే, అదే నెలలో విడుదలైన *గంగూబాయి* చిత్రం దాదాపు దాదాపు 126 కోట్ల వసూళ్లు అందుకొంది. ఈ సినిమా సక్సెస్‌తో జనం థియేటర్ల వైపు వస్తున్నారు అన్న విషయం బాలీవుడ్ నిర్మాతలకు అర్థమైంది.

ఆ తర్వాత వచ్చిన ఒక చిన్న చిత్రం మొత్తం




బాలీవుడ్‌ని నివ్వెరపోయేలా చేసింది. వివేక్ అగ్నిహోత్రి తీసిన ది కాశ్మీర్ ఫైల్స్ సినిమా ఏకంగా 240 కోట్ల వసూళ్లు అందుకొంది. ఆ సినిమా పెట్టుబడి 10 కోట్లు. కానీ వచ్చిన లాభం ఎన్నో రేట్లు. *గంగూబాయి*, ది కాశ్మీర్ ఫైల్స్ సినిమాలు హిందీ థియేటర్ మార్కెట్‌ని పుంజుకునేలా చేశాయి. అయితే, ఏ హీరోకైనా విలువ ఉండేది... అతని సినిమాలకు వచ్చే ఓపెనింగ్స్ వల్లే. అక్షయ్‌కుమార్ (*బచ్చన్ పాండే*), షాహిద్ కపూర్ (*జెర్సీ*), అజయ్ దేవగన్ (*రన్ వే 34*), జాన్ అబ్రహం (*అటాక్*), టైగర్ ష్రాఫ్ (*హీరోపంటి 2*) వంటి బడా బాలీవుడ్ హీరోలు తమ సినిమాలను విడుదల చేస్తే గౌరవప్రదమైన ఓపెనింగ్ కూడా రాలేదు.

బాలీవుడ్‌లో ఎంతో క్రేజున్న హీరోలు వాళ్లు. వాళ్ల సినిమాలను చూసేందుకు హిందీ ప్రేక్షకులు అస్సలు ఆసక్తి చూపలేదు. అదే సమయంలో వచ్చిన మన తెలుగు చిత్రం ఆర్ ఆర్ ఆర్, కన్నడ చిత్రం కేజీఎఫ్ *2*కి కళ్లు చెదిరే ఓపెనింగ్ ఇచ్చారు.

### అటు ఆర్ ఆర్ ఆర్, ఇటు కేజీఎఫ్ 2

రామ్‌చరణ్, ఎన్టీఆర్ గురించి హిందీ ప్రేక్షకులకు పెద్దగా తెలియదు. కానీ రాజమౌళికి హిందీ మార్కెట్‌లో బ్రాండ్ నేమ్ ఉంది. దాంతో, ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకి సహజంగానే మంచి ఓపెనింగ్ వచ్చింది. అయితే, రాజమౌళికున్న పేరునిబట్టి చూస్తే ఈ సినిమాకి మొదటిరోజు వచ్చిన వసూళ్లు తక్కువే. అనూహ్యంగా హిందీ జనం మొదటి వీకెండ్ తర్వాత సినిమాని ఆదరించడం మొదలుపెట్టారు. చివరికి ఈ సినిమా 200 కోట్ల క్లబ్బులో చేరింది. ఈ సినిమాలో అజయ్ దేవగన్ కూడా ఉన్నారు. అయితే, అజయ్ దేవగన్ సోలో హీరోగా నటించి విడుదల చేసిన హిందీ చిత్రం *రన్ వే 34* చిత్రం కేవలం 28 కోట్ల రూపాయలనే రాబట్టింది. అజయ్ దేవగన్ సినిమాని పట్టించుకోలేదు కానీ రామ్‌చరణ్, ఎన్టీఆర్ నటించిన సినిమాలో అజయ్ దేవగన్ అతిథిగా కనిపించిన సినిమాకి ఏకంగా 250 కోట్ల రూపాయలు వచ్చాయి. అంటే, అది పూర్తిగా మన తెలుగు చిత్రాల మేజిక్. హిందీ హీరోలను హిందీ ప్రేక్షకులే పట్టించుకోవడం లేదు. అదే అంతగా పరిచయం లేని తెలుగు హీరోలు నటించిన చిత్రాలకు మాత్రం కళ్లు చెదిరే ఓపెనింగ్స్ అందిస్తున్నారు బాలీవుడ్ ప్రేక్షకులు.

అయితే, బాలీవుడ్ బాగా అవమానపడిన క్షణం ఏదైనా ఉందంటే అది కన్నడ హీరో యష్‌తో ప్రశాంత్ నీల్ తీసిన కేజీఎఫ్ *2* చిత్రం విడుదలైన రోజు. కేజీఎఫ్





## ఈ బాలీవుడ్ లో విడుదలైన పెద్ద చిత్రాలు... వసూళ్లు

ది కాశ్మీర్ ఫైల్స్ - 248 కోట్లు
గంగూబాయి కథియావాడి - 126 కోట్లు
బచ్చన్ పాండే - 49 కోట్లు
రన్ వే 34 - 28 కోట్లు
బడాయి థో - 18 కోట్లు
హీరోపంతి 2 - 23 కోట్లు
జెర్సీ - 20 కోట్లు
అటాక్ - 14 కోట్లు
జండ్ - 15 కోట్లు

*2* కన్నడ, తెలుగు, హిందీ, మలయాళం, తమిళం... ఇలా అన్ని భాషల్లో ఏప్రిల్ 14న విడుదలైంది. ఒక్క హిందీ వర్షన్ ఏకంగా 52 కోట్ల రూపాయల వసూళ్లు అందుకొంది మొదటిరోజు. అవును... అక్షయ్‌కుమార్ నటించిన బచ్చన్ పాండే రెండు వారాలు ఆడి 49 కోట్ల రూపాయలు సంపాదిస్తే... కేజీఎఫ్ *2* తొలి రోజే 52 కోట్లు కొల్లగొట్టింది.

*కేజీఎఫ్ 2* ఓపెనింగ్స్‌తో అందరికీ అర్థమైంది... సౌత్ సినిమాలు బాలీవుడ్‌ని పూర్తిగా కబ్జాచేశాయి అని.

*కేజీఎఫ్2* ఇంకా నడుస్తూనే ఉంది. ఇప్పటివరకు ఈ సినిమా కేవలం హిందీ వర్షన్‌తో ఇండియాలో 400 కోట్లపైనే వసూళ్లు రాబట్టింది. కేజీఎఫ్ మొదటి భాగం హిందీలో కేవలం 45 కోట్ల రూపాయలను రాబట్టింది. కానీ, రెండోభాగం 400 కోట్ల మార్కుని సునాయాసంగా అందుకొంది.

పుష్ప, *ఆర్ ఆర్ ఆర్, కేజీ ఎఫ్ 2* చిత్రాలతో ఒక విషయం రూఢి అయింది. హిందీ చిత్రాల కన్నా హిందీ లోకి అనువదించిన తెలుగు చిత్రాలను బాలీవుడ్ ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు అనేది పక్కాగా అర్థమైంది. అంతెందుకు, క్రికెట్ మ్యాచుల్లో, టీవీ సీరియళ్లల్లో, యాడ్స్‌లలో శ్రీవల్లి... (పుష్ప), నాటు నాటు... (ఆర్‌ఆర్‌ఆర్) పాటలు మార్మోగాయి. బాలీవుడ్ సినిమాలకు పట్టుగా ఉన్న మార్కెట్‌ని మొత్తం మనవాళ్లు ఆక్రమించారు. బాలీవుడ్ కబ్జా సంపూర్ణమైంది.

ఇంకా విచిత్రం ఏమిటంటే... అమీర్‌ఖాన్, సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ సినిమాల వసూళ్లను ఒక తెలుగు చిత్రం, ఒక కన్నడ చిత్రం దాటేశాయి. ఇప్పుడు బాలీవుడ్‌లో జీవితకాలంలో అత్యధిక వసూళ్లు పొందిన మొదటి రెండు చిత్రాలు హిందీ చిత్రాలు కాదు. తెలుగు, కన్నడం నుంచి హిందీలోకి డబ్ అయిన చిత్రాలు ఆ స్థానాలను అందుకున్నాయి.

భారతదేశంలో అత్యధిక వసూళ్లు అందుకున్న టాప్ 3 సినిమాలు-

1. బాహుబలి 2 (510 కోట్లు)
2. కేజీఎఫ్ 2 (400+ కోట్లు)
3. దంగల్



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner

facebook for business

Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co

**+91 98480 16666 +1 424-253-0800**

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**